తెలంగాణ స్వరాష్ట్ర సమరయోధ పత్రిక
# జనంసాక్షి
www.janamsakshi.org
కరీంనగర్ - నిజామాబాద్
రాజన్న సిరిసిల్ల | కామారెడ్డి
పెద్దపల్లి | జగిత్యాల
సోమవారం
04 ఆగష్టు 2025
పేజీలు : 8
Follow :

## 3 కోట్లకుపైగా ప్రజలకు
# నాణ్యమైన సన్న బియ్యం సరఫరా

- నారాయణపూర్ రిజర్వాయర్ భూసేకరణ నిధులు ఆగస్టు నెలలో మంజూరు
- బనకచర్ల ప్రాజెక్టును అన్ని దశలలో అడ్డుకుంటాం
- నూతన రేషన్ కార్డులను పంపిణీ చేసిన మంత్రి ఉత్తమ్



**రామడుగు పెద్దపల్లి/ధర్మారం,(జనంసాక్షి):** 3 కోట్ల 17 లక్షల మంది ప్రజలకు నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని రాష్ట్ర పౌరసరఫరాల శాఖ మంత్రి వర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. ఆదివారం రామడుగు మండలంలో మంత్రి ఉత్తం కుమార్ రెడ్డి, ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు తుమ్మల నాగేశ్వర రావు, బీసి రవాణా శాఖ మంత్రి వర్యులు పొన్నం ప్రభాకర్ , చోప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం, కరీంనగర్ జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి ఇతర రాష్ట్ర ఉన్నతాధికారులతో కలిసి పేద కుటుంబాలకు నూతన రేషన్ కార్డులను పంపిణీ చేశారు.మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ, నారాయణ పూర్ రిజర్వాయర్ ప్రాజెక్టు నిర్మాణానికి భూ సేకరణ చేసేందుకు అవసరమైన నిధులను ఆగస్టు నెలలో మంజూరు చేస్తామని హామీ ఇచ్చారు. గోదావరి నది జిల్లాలో చొప్పదండి నియోజక వర్గానికి న్యాయం చేసేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. తెలంగాణ నీటి హక్కులను హరిస్తూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం బనకచర్ల ప్రాజెక్టు నిర్మిస్తుందని ఏపి మంత్రి నారా లోకేష్ ప్రకటించారని, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, నీటి పారుదల శాఖ మంత్రి తాను బనకచర్ల ప్రాజెక్టు పూర్తిగా వ్యతిరేకిస్తున్నామని అన్నారు. మిగులు జలాల పై తెలంగాణ రాష్ట్రానికి ఉన్న వాటా ముందుగా తేలాలని అన్నారు. బనకచర్ల ప్రాజెక్టు పై గోదావరి వాటర్ మేనేజ్మెంట్ బోర్డు, పోలవరం ప్రాజెక్టు అథారిటీ, సి.డబ్ల్యూ.సి వరకు ఫిర్యాదు చేసి ఆ ప్రాజెక్టును అడ్డుకున్నామని మంత్రి తెలిపారు. ప్రభుత్వ అభ్యంతరాల మేరకు ఆ ప్రతిపాదనను తిరస్కరించడం జరిగిందని అన్నారు. కేంద్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జరిగిన ముఖ్యమంత్రుల సమావేశంలో గోదావరి జలాల ట్రిబ్యునల్, ఏపీ పునర్విభజన చట్టం కు వ్యతిరేకంగా బనకచర్ల ప్రాజెక్టు నిర్మించాలని మిగతా 2లో



### స్థానిక సంస్థల ఎన్నికల్లో
## కాంగ్రెస్ పార్టీ సత్తా చాటాలి
### ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి శ్రీధర్ బాబు

**మంథని, (జనంసాక్షి) :** రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ క్లీన్ స్వీప్ చేయడమే లక్ష్యంగా ముందుకు సాగాలని రాష్ట్ర ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిల్ల శ్రీధర్ బాబు పార్టీ శ్రేణులకు సూచించారు. ఇటీవల నూతనంగా కమాన్ పూర్ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులుగా సయ్యద్ అన్వర్ నియామకం కాగా ఏర్పాటు చేసిన కాంగ్రెస్ పార్టీ కార్యాలయాన్ని మంత్రి శ్రీధర్ బాబు రిబ్బన్ కట్ చేసి ప్రారంభించారు. కొత్త, పాత, సీనియర్ జూనియర్ అని తేడా లేకుండా అందర్నీ కలుపుకు పోయి కాంగ్రెస్ పార్టీని మరింత బలోపేతం చేయాలని మండల అధ్యక్షునికి మంత్రి శ్రీధర్ బాబు సూచించారు. అంతకన్నా ముందు డబ్బు చప్పుల మధ్య పెద్దపల్లి మంథని ప్రధాన రహదారి కమాన్ పూర్ పొలిమేర వద్ద కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు సయ్యద్ అన్వర్ ఆధ్వర్యంలో మంత్రి శ్రీధర్ బాబుకు కాంగ్రెస్ పార్టీ నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో మంథని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు తొట్ల తిరుపతి యాదవ్ తో పాటు మండలంలోని అన్ని గ్రామాల నుంచి పెద్ద సంఖ్యలో కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

### గంజాయి మొక్కలు పెంచుతున్న
## నిందితుడు అరెస్ట్
### 241 గ్రాములు గల 4 గంజాయి మొక్కలు స్వాధీనం

జగిత్యాల్ బ్యూరో, ఆగస్టు 3,( జనం సాక్షి ) జగిత్యాల రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని నర్సింగాపూర్ గ్రామంలో గంజాయి మొక్కలు పెంచుతున్నారని అందిన సమాచారం మేరకు, సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్, రూరల్ ఎస్సై సధాకర్ ఆధ్వర్యంలో పోలీసు బృందం మిగతా5లో

## తవ్వారు - వదిలేశారు..



**ముత్తారం ఆగస్టు 03 (జనంసాక్షి)** ముత్తారం మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్యం కేంద్రం సమీపంలో ఉన్న సిసి రోడ్డు పక్కన మిషన్ భగీరథ పనుల కోసం కాంట్రాక్టర్లు గుంతలు తవ్వి వాటిని పూడ్చకుండా అలాగే వదిలేశారు.గుంత తవ్వి వదిలి వేయడంతో దారిపై రాకపోకలు సాగించే వాహనదారులు ఇబ్బందులు ఎదుర్కొంటూ పడుతూ భయబ్రాంతులకు గురవుతున్నారు.రాత్రి వేళలో రోడ్డు పక్కన గుంత ఉండటంతో వాహనదారులకు కనిపించక ప్రమాదాలు జరిగే సంఘటనలున్నాయని,గత కొంతకాలంగా కొన్ని రోజులగా దారి పక్కన గుంతలను తవ్వి గాలికి వదిలేస్తున్నారని వాహనదారులు ఆరోపిస్తున్నారు.నిత్యం వందల సంఖ్యలో ఈ రోడ్డు మార్గాన ప్రజలు వాహనాలు రాకపోకలు కొనసాగుతున్నాయని అధికారులు ఏమాత్రం స్పందించడం లేదని వాహనదారులు ఆరోపించారు. అధికారులు స్పందించి రోడ్డు పక్కన తవ్విన గుంతను పూడ్చి వేయాలని కోరుతున్నారు.

## ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ ఢీ : పలువురికి గాయాలు 2

# కాంగ్రెస్ శ్రేణులతో ఆలూర్ లో శ్రమదానం..

- ప్రభాత్ బేరి నిర్వహించి ప్రతిజ్ఞ,కాంగ్రెస్ పార్టీ జెండా ఆవిష్కరణ..
- ఏఐసిసి ఇంచార్జి మీనాక్షి నటరాజన్, పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్..



**ఆర్మూర్ ఆగస్టు 3 ( జనంసాక్షి):** జనహిత పాదయాత్రలో భాగంగా ఆలూరు మండల కేంద్రంలో ఏఐసిసి తెలంగాణ వ్యవహారాల ఇంచార్జీ మీనాక్షి నటరాజన్, మంత్రి సీతక్క కాంగ్రెస్ శ్రేణులతో కలిసి శ్రమదానంలో పాల్గొన్నారు. జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గుంతలు తవ్వి మొక్కలను నాటారు.ఆర్మూర్ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ వినయ్ రెడ్డి, డిసిసి అధ్యక్షుడు మానాల మోహన్ రెడ్డి, సునీల్ రెడ్డి,కాంగ్రెస్ నాయకులు,యువత కాంగ్రెస్ జెండాను చేత పట్టి ప్రభాత్ బేరి నిర్వహించి ర్యాలీగా సుభాష్ చంద్రబోస్ విగ్రహం వద్ద ప్రతిజ్ఞ చేశారు. కాంగ్రెస్ పార్టీ ఆర్ గ్యారంటీల అమలులో పథకాలు, అభివృద్ధి పై ప్రజలకు వివరించారు.అనంతరం అంకాపూర్ గ్రామం చేరుకున్న పిసిసి అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్, ఏఐసీసీ ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్ కాంగ్రెస్ పార్టీ జెండాను ఆవిష్కరించారు. పెద్ద ఎత్తున గ్రామస్తులు, గ్రామ కాంగ్రెస్ నాయకులు వారిరువురికి ఘన స్వాగతం పలికారు. గ్రామం నుండి ర్యాలీగా వెళ్లి బయలుదేరి అల్పాహారం తీసుకున్నారు.ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ బల్మూరి వెంకట్, మార్క్ ఫెడ్ రాష్ట్ర చైర్మన్ మారా గంగారెడ్డి, ఎస్టీ కార్పొరేషన్ రాష్ట్ర చైర్మన్ తిరుపతి నాయక్, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి నరేష్ జాదవ్, బాల్కొండ నియోజకవర్గ ఇన్చార్జి సునీల్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ సాయిబాబా గౌడ్, వైస్ చైర్మన్ జీవన్, పార్టీ మండల అధ్యక్షులు ముక్కెర జీవన్ విజయ్, మంద మహిపాల్, చిన్నారెడ్డి,



గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ మార చంద్రమోహన్, మాజీ ఎంపీటీసీ సభ్యుడు ఎంసి గంగారెడ్డి,దేగాం శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ వైస్ చైర్మన్లు మున్ను భాయ్,లింగారెడ్డి, సీనియర్ నాయకులు ఖాందేష్ శ్రీనివాస్,చిట్టి రెడ్డి, ఉపేందర్ తదితరులు పాల్గొన్నారు.

# 3 కోట్లకుపైగా ప్రజలకు నాణ్యమైన సన్న బియ్యం సరఫరా



ఏపీ చూస్తుందని, దీనిని అన్ని వేదికలలో, న్యాయ పరంగా తెలంగాణ ప్రభుత్వం వ్యతిరేకిస్తుందని అన్నారు. దేశంలో 28 రాష్ట్రాలలో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో 84% జనాభా కు ఉచితంగా సన్న బియ్యం రేషన్ ద్వారా సరఫరా చేస్తున్న ఏకైక రాష్ట్రం తెలంగాణ మాత్రమేనని అన్నారు. అర్హులైన పేదలందరికీ రేషన్ కార్డులు అందించేలా ప్రజా ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని అన్నారు. కరీంనగర్ జిల్లాలోని చొప్పదండి నియోజకవర్గం పరిధిలో 3 మండలాల్లో అదనంగా 5 వేల కుటుంబాలకు నూతన రేషన్ కార్డులు మంజూరు చేసి అదనంగా 12,133 మంది పేదలకు రేషన్ అందిస్తున్నామని అన్నారు. గత ప్రభుత్వం 10 వేల కోట్ల ఖర్చు పెట్టి రేషన్ ద్వారా 2.82 కోట్ల దొడ్డు బియ్యం సరఫరా చేసేదని, ఆ బియ్యం 80 శాతం అక్రమాలకు, రీసైక్లింగ్ కు ఉపయోగపడేదని అన్నారు. ప్రస్తుతం దేశంలో ఎక్కడా లేని విధంగా 3 కోట్ల 17 లక్షల మంది నిరుపేదలకు 13 వేల కోట్ల ఖర్చు చేసి నెలకు 6 కిలోల నాణ్యమైన సన్న బియ్యం సరఫరా చేస్తున్నామని అన్నారు. ప్రస్తుతం అర్హులైన అందరికీ రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. 8 లక్షల 64 వేల నూతన రేషన్ కార్డులు రాష్ట్ర వ్యాప్తంగా జారీ చేశామని , ప్రస్తుతం 98 లక్షల 58 వేల రేషన్ కార్డులు ఉన్నాయని తెలిపారు. జిల్లా కలెక్టర్ పామెలా సత్పతి మాట్లాడుతూ, పారదర్శకంగా రేషన్ కార్డుల పంపిణీ చేస్తున్నామని అన్నారు. నూతన రేషన్ కార్డుల జారీ, ఉన్న కార్డులలో కొత్త పేర్ల నమోదు, మార్పులు చేర్పులు కలిపి మొత్తం 78 వేల ప్రజలకు కరీంనగర్ జిల్లాలో అదనంగా రేషన్ అందుతుందని అన్నారు. చొప్పదండి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ, రాముడుగు లో ఉన్న గాయత్రి పంప్ హౌస్ నుంచి నీటి లిఫ్టింగ్ ప్రారంభించి నీరు విడుదల చేస్తున్నందుకు కృతజ్ఞతలు తెలిపారు. 80 నుంచి 90 శాతం ప్రజలు వ్యవసాయంపై ఆధార పడతారని గతంలో వైయస్సార్ ఎల్లంపల్లి నుంచి పైప్ లైన్ ద్వారా సాగునీరు సరఫరా చేసేందుకు ప్రణాళికలు రచించి నారాయణ పూర్ రిజర్వాయర్ 90 శాతం పనులు పూర్తి చేశారని అన్నారు. గత పాలకులు పెండింగ్ 10 శాతం పనులు పూర్తి చేయకుండా మరుగున పడేశారని అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ పెండింగ్ భూసేకరణ నిమిత్తం ప్రజా ప్రభుత్వం 43 కోట్లు మంజూరు చేయాలని అన్నారు. నారాయణ పూర్ రిజర్వాయర్ పూర్తి చేయడం ద్వారా చొప్పదండి, వేములవాడ నియోజక వర్గాల్లో వేల ఎకరాల ఆయకట్టు సాగు నీరు అందుతుందని అన్నారు. నారాయణపూర్ రిజర్వాయర్ కుడి కాల్వ, ఎడమ కాల్వ పనులు పూర్తి చేసి చివరి ఆయకట్టు వరకు నీరు అందిస్తామని అన్నారు. గత ప్రభుత్వం ఎప్పుడు పేదల సంక్షేమం కోసం కార్యక్రమాలు చేయలేదని అన్నారు. రేషన్ కార్డులు, ఇందిరమ్మ ఇండ్ల, 200 యూనిట్ల ఉచిత విద్యుత్, సన్న బియ్యం సరఫరా , రైతు రుణమాఫీ, రైతు భరోసా వంటి అనేక సంక్షేమ కార్యక్రమాలతో పాటు ప్రతి అసెంబ్లీ నియోజకవర్గం లో 200 కోట్లతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకులం విద్యాలయాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎం.డి. సివిల్ సప్లై చౌహాన్, మాజీ ఎంపీపీ జవ్వాజి హరీష్, మార్కెట్ కమిటీ చైర్మన్ తిరుమల తిరుపతి, మాజీ సర్పంచ్ కూల రమేష్, మాజీ ఎంపీపీ వీర్ల నర్సింగరావు ,పులి ఆంజనేయులు గౌడ్,మాజీ సర్పంచ్ కాదే శంకర్,రాష్ట్ర మహిళ కమిషన్ చైర్మన్ నేరెళ్ల శారద,ఒంటెల మురళి కృష్ణ రెడ్డి,ఆల్ ఫోర్స్ కళాశాల చైర్మన్ నరేందర్ రెడ్డి,సంబంధిత అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## పిసిసి అధ్యక్షుడు మహేష్ కుమార్ గౌడ్ ఏఐసిసి ఇన్చార్జ్ మీనాక్షి నటరాజన్‌లకు ఘనస్వాగతం పలికిన జువ్వాడి కృష్ణారావు..

మల్లాపూర్ ఆగస్టు3 (జనంసాక్షి) : తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్ అఖిల భారత కాంగ్రెస్ కమిటీ తెలంగాణ రాష్ట్ర ఇంచార్జ్ మీనాక్షి నటరాజన్ లకు కోరుట్ల నియోజకవర్గం లోని మల్లాపూర్ మండలంలో రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు జు వ్వాడి కృష్ణారావు ఘన స్వాగతం పలికారు రోడ్డు మార్గంలో మెట్పల్లి మల్లాపూర్ మండలల మీదుగా నిర్మల్ జిల్లా ఖానాపూర్ నియోజకవర్గం లో పాదయాత్రకు బయలుదేరిన మహేష్ కుమార్ గౌడ్ మీనాక్షి నటరాజన్ కు మండలంలోని ఓబులాపూర్ లో జువ్వాడి కృష్ణారావు నాయకత్వంలో ఘన స్వాగతం పలికి పూలమాల శాలువాతో ఘనంగా సత్కరించారు అనంతరం ఖానాపూర్ నియోజకవర్గం లోని సుర్జాపూర్ నుండి



పాదయాత్ర ప్రారంభంకా గా సుర్జాపూర్ లో వీడ్కోలు పలికారు ఈ కార్యక్రమంలోజువ్వా డి కృష్ణారావుతోపాటు మల్లాపూర్ కోరుట్ల మండలాల కాంగ్రెస్ పార్టీ శాఖల అధ్యక్షులుపూంద్ర శ్రీనివాస్ రెడ్డి కొంతం రాజం మల్లాపూర్ వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ అంతడు పు ల పుష్పలత నరసయ్య మహిపాల్ రెడ్డి మాజీ సర్పంచ్లు చల్ల పద్మ లింగమ్ ముద్దం రాజేందర్ రెడ్డి నందు మండల బీసీ సెల్ అధ్యక్షులు సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ డీ : పలువురికి గాయాలు

కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి)

కామారెడ్డి మండలం గర్గుల్ గ్రామ శివారులో ఆదివారం సాయంత్రం ఆర్టీసీ బస్సు ట్రాక్టర్ ఢీ కొన్న ఘటనలో ఆర్టీసీ బస్సులో ప్రయాణిస్తున్న పలువురికి స్వల్ప గాయాలయ్యాయి. కామారెడ్డి నుండి అన్నారం గ్రామానికి వెళ్తున్న ఆర్టీసీ బస్సు గర్గుల్ గ్రామం వద్ద ఎదురెదురుగా బస్సు ట్రాక్టర్ ఢీకొన్నట్టు స్థానికుల తో పాటు ప్రయాణికులు తెలిపారు. బస్సు డ్రైవర్ సడన్ బ్రేక్ వేయడంతో బస్సులో ప్రయాణిస్తున్న ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. గాయ పడిన వారిని కామారెడ్డి లోని ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. అన్నారం గ్రామానికి చెందిన గన్నారం పద్మ, తిమ్మక్పల్లి కి చెందిన చిట్టాపురం లక్ష్మి, రామారెడ్డి కి చెందిన మాధవి, సయ్యద్ బి లకు గాయాలు కాగా ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. ఐతే ట్రాక్టర్ బస్సు ముందు భాగాన్ని ఢీ కొనడంతో బస్సు స్వల్పంగా దెబ్బతింది. కాగా ఈ విషయమై తమకు ఎలాంటి ఫిర్యాదు అందలేదని దేవునిపల్లి పోలీసులు పేర్కొన్నారు.

## జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవ వేడుక

ఆర్మూర్ ఆగస్టు 3 ( జనంసాక్షి): జిల్లా గౌడ యువసేన ఆధ్వర్యంలో స్నేహితుల దినోత్సవాన్ని పురస్కరించుకొని జిల్లా గౌడ యువ సేన గొల్లపల్లి శ్రీనివాస్ గౌడ్ అధ్యక్షతన యువసేన కార్యవర్గం, మండల అధ్యక్షులు,సభ్యులు ఆర్మూర్ పట్టణంలో కేక్ కట్ చేసి ఆదివారం సంబరాలు జరిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఒకరినొకరు మిఠాయిలు తినిపించుకుంటూ శు భాకాంక్షలు కలుపుకున్నారు. గౌడ యువకులందరూ కలిసి మెలిసి ఐక్యమత్యంగా ఉంటూ మంచి స్నేహితు లుగా కొనసాగాలన్నారు. ఈ కార్యక్రమంలో గౌడ యువసేన జిల్లా ఉపాధ్యక్షుడు అంబటి సునీల్ గౌడ్, ప్రధాన కార్యదర్శి గొల్లపల్లి శ్రీకాంత్ గౌడ్, కార్యనిర్వాహణ కార్యదర్శి అంగోలి నరేందర్ గౌడ్, సలహా దారు యమ్మాజీ చరణ్ గౌడ్,ఆర్మూర్ మండల గౌడ యువసేన అధ్యక్షుడు ఉదయ్ గౌడ్, మండల కార్యదర్శి తిరుపతి గౌడ్,మండల ఉపాధ్యక్షుడు మురళి గౌడ్,ఆర్మూర్ టౌన్ గౌడ యువసేన అధ్యక్షుడు బత్తుల శ్రీనివాస్ గౌడ్,టౌన్ ప్రధాన కార్యదర్శి మేడిదాల క్రాంతి గౌడ్,టౌన్ ఉపాధ్యక్షుడు నాగుల శివ గౌడ్,మనోహర్ గౌడ్ పాల్గొన్నారు.



## ఇళ్ల నిర్మాణాలకు బిల్లులు చెల్లించాలి

సదాశివనగర్ ఆగస్టు 3 (జనం సాక్షి )

సదాశివనగర్ మండలం వజ్జా పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసి పనులు ప్రారంభించి నిర్మించిన ఇండ్లకు బిల్లులు ఇవ్వాలని బి ఆర్ ఎస్ నాయకులు అన్నారు. అధికారులు పోసిన ముగ్గు ప్రకారం ఇల్లు నిర్మించుకుంటున్నామని తర్వాత ఇంటి పనులు నడుస్తుండగాఅధికారులు వచ్చి10 ఫీట్లు ఎక్కువైందని ఈ ఇండ్లను రద్దు చేస్తామని చెబుతున్నారని లబ్దిదారులు వాపోతున్నారన్నారు . గ్రామానికి చెందిన వికలాంగుడైన మాణిక్యరావు ఇల్లు నిర్మాణం చేపట్టి బేస్మెంట్ గోడలు పూర్తిచేసిన బిల్లులు ఇవ్వకుండా అధికారులు సతాయిస్తున్నారని మాజీ జెడ్పిటిసి రాజేశ్వరరావు తెలిపారు. ప్యారం లతా అనే బాధితురాలకు ముగ్గు పోసి అధికారులు ఇల్లు నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారని నిర్మాణం చేసిన తర్వాత అదే అధికారులు తమకు ముందుగా మ్యాపు రాలేదని, మీరు నిర్మించుకున్న ఇల్లు ప్రభుత్వం నిబంధనాల కన్నా ఎక్కువ ఉందని బిల్లులు చెల్లించడం సాధ్యం కాదని సమాధానం చెబుతున్నారని బాధితురాలికి న్యాయం చేయాలని అన్నారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరుపేదలైన లబ్దిదారులకు న్యాయం చేయాలని కోరారు. ఉత్తనూర్ పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్ల రవి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ రామారావు ,ఆంజనేయులు మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రావు ,గ్రామ బిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, గొల్ల మల్లయ్య ,లక్ష్మయ్య, మైపాల్ రావు ,రాజు తదితరులున్నారు.

# రసవత్తరంగా పద్మశాలి ఎన్నికలు: అధ్యక్షులుగా భోగ రాజేశం..

రాయికల్ ఆగస్టు 3(జనం సాక్షి): స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి, కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు. గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి.పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బరిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ, ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు.కాగా హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు



దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, పోప సభ్యులు సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్, సత్యనారాయణ, అభయ్ రాజ్,రమేష్, రాము, విజయ్,హరి,నరేష్,గంగాధర్,శ్యామ్,నరహరి పాల్గొన్నారు.

# అధికారం కోల్పోయిన తర్వాత మాజీ జెడ్పిటిసి సంధిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి మతి కోల్పోయి మాట్లాడుతున్నారు..

**మల్లాపూర్,ఆగస్టు03( జనం సాక్షి)**
మల్లాపూర్ మండల కేంద్రంలో కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ఎస్సీ సెల్ మండల అధ్యక్షులు అంతడుపుల నర్సయ్య పత్రిక సమావేశంలో మాట్లాడుతూ ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ లో ధర్మపురి దేవాదాయకమిటీ చైర్మన్ గా పనిచేసి, ప్రజల మన్ననలు పొందుతూ ఉన్నాడు... మాజీ జెడ్పిటిసి సంధి రెడ్డి శ్రీనివాస్ రెడ్డి స్థాయిని మర్చిపోయే మాట్లాడటం సరైనది కాదు..మీ నాయకునికి ఏమి తెలియదు మీరు 5సంవత్సరాలు జడ్పీటీసీ గా చేసిన నికు ఇంగీత జ్ఞానం లేకుండా సంస్కారం లేకుండా మాట్లాడుతున్నావు. మీ నాయకుడు నేర్పిన సంస్కారం ఇదేనా! మండల బీసీ సెల్ అధ్యక్షులు వర్ద సురేష్ మాట్లాడుతూ నీ ఎమ్మెల్యే జింకు ఉంటేనే యూరేయ ఇస్తున్నారని అబద్దం మాటలు మాట్లాడినందుకు మా నాయకుడు కృష్ణారావు మాట్లాడుతూ మీరు రైతు వేదిక ఐలాపూర్ వద్దకు వస్తే రైతుల దగ్గర దాని గురించి మాట్లాడతానని చెప్పడం జరిగింది. దానికి జడ్పిటిసి మీరే బిడ్డ



అనిమాట్లాడారు మీ స్థాయికి నేను సరిపోతా మా ఎమ్మెల్యే ఎందుకు అని అంటారు. జెడ్పిటిసి తెలుసుకొని మాట్లాడండి మీ స్థాయి మీకు సంస్కారం కూడా లేకపాయ మీ నాయకుడు ఇదే నా నేర్పింది. నేను ఇప్పుడు చెప్తున్నా నువ్వు ఎక్కడికి వస్తావో నేను అక్కడికి వస్తా మీ స్థాయికి నేను సరిపోతా. అని మాట్లాడారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు పుంద్ర శ్రీనివాస్ రెడ్డి, మరిపెల్లి మల్లయ్య, కంచిరాజు, పాదకళ్ళ కిరణ్, నారాయణరెడ్డి, పల్లి రాజన్, బద్దం శంకర్ రెడ్డి, శుద్ధపల్లి మల్లయ్య, నాయకుడు పాల్గొన్నారు.

# అభివృద్ధి పనులకు సహకారం అందించాలి

## మంత్రి శ్రీధర్ బాబును కోరిన మాజీ సర్పంచ్ మంజూర్

**మంథని, (జనంసాక్షి) :**
పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం లొంక కేసారం గ్రామంలోని ఎస్సారెస్పీ డి - 83 బ్రిడ్జి వెడల్పు కోసం సహకారం అందించమని మంత్రి శ్రీధర్ బాబును తాజా మాజీ సర్పంచ్ ఎండి మంజూర్ కోరారు. తమ గ్రామంలోని ప్రజలకు ఎస్ఆర్ఎస్పి డి- 83 కెనాల్ బ్రిడ్జిపై వెళ్లాలంటే ఇబ్బందులు పడుతున్నారని,



ముఖ్యంగా రైతులు, ప్రజలు స్మశాన వాటికకు వెళ్లాలంటే వెడల్పు తక్కువ ఉన్న బ్రిడ్జిపై వాహనాలు వెళ్లలేని పరిస్థితి నెలకొన్న తరుణంలో ప్రజలు పడుతున్న బాధలను గ్రహించి బ్రిడ్జి వెడల్పే దీనికి ప్రధాన కారణం అని తెలుసుకున్నారు. కాగా మంత్రి శ్రీధర్ బాబు ను బ్రిడ్జి వెడల్పు కు సహకారం అందించి నిధులు మంజూరు చేయాలని వినతి పత్రం ద్వారా కోరారు. అభివృద్ధికే కేరాఫ్ అడ్రస్ గా నిలిచిన శ్రీధర్ బాబు సహకారంతో ఇప్పటికే గ్రామంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేయడం జరిగిందని అన్నారు. రాష్ట్రంలో కీలకంగా ఉన్నటువంటి మంత్రి శ్రీధర్ బాబు తన నియోజకవర్గంపై ప్రత్యేక దృష్టి సారించి మంథని నియోజకవర్గాన్ని ఇప్పటికే నలుమూలల అన్ని విధాల అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టారన్నారు. ఏది ఏమైనప్పటికీ నిత్యం ప్రజల సంక్షేమం కోసం ఆరాటపడే గొప్ప నాయకుడు మనకు దొరకడం అదృష్టంగా భావిస్తున్నామని ఈ సందర్భంగా పేర్కొన్నారు.



# ప్రభుత్వ విద్య
# ప్రతీ ఒక్కరికి అందాలి

## యూఎస్పీసి ఆధ్వర్యంలో ఈ నెల 5న జరిగే ధర్నాను విజయవంతం చేయండి

## టిఎస్ యూటీఎఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకటేష్

జగిత్యాల బ్యూరో జనం సాక్షి (ఆగస్టు 3)
ఈ రోజు జిల్లా కేంద్రంలో జరిగిన జిల్లా కమిటీ సమావేశంలో టిఎస్ యూటీఫ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఏ. వెంకట్ మాట్లాడుతూ ప్రతీ విద్యార్థికి ప్రభుత్వ విద్య అందాలన్నారు. నూతనంగా తెరిచినా పాఠశాలలకు ఉపాధ్యాయులను కేటాయించి మౌలిక సౌకర్యాలు కల్పించాలన్నారు. ఉపాధ్యాయులకు ప్రారంభించిన ఎఫ్ ఆర్ ఏస్ ను స్వాగతిస్తున్నామన్నారు. పెండింగ్ లో ఉన్న కరువుభత్యాన్ని మంజూరు చేయాలన్నారు. విద్య, ఉపాధ్యాయుల సమస్యల పరిష్కరం కోసం యూఎస్పిసి ఆధ్వర్యంలో ఈ నెల ఐదున జరిగే జిల్లా స్థాయిలో ధర్నాను ఉపాధ్యాయులు విజయవంతం చేయాలన్నారు. కార్యక్రమంలో జిల్లా అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు తిరుకోవెల శ్యామ్ సుందర్,అంబటి భూమేశ్వర్, కార్యదర్శి గడ్డలు శ్రీధర్, ఆడిట్ కమిటీ సభ్యులు సిరిపురం శ్రీనివాస్, బల్ల సత్యనారాయణ, నాగరాజు, శ్యామకూర శ్రీనివాస్, నిరంజన్, చిరంజీవి,యాదగిరి సత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు..



# కార్యకర్తలు గెలుపే లక్ష్యంగా పనిచేయలి బిజెపి నాయకులు

**మల్లాపూర్, ఆగస్టు03 (జనం సాక్షి)**
మండలం లోని ముత్యంపేట్ మల్లాపూర్ వాల్గొండ మరియు పాతదామరాజు పల్లి గ్రామాలలో పలు సంఘాలకు కోసం ఎంపీ ల్యాండ్స్ నుండి నిధులు మంజూరు అయ్యాయి. మంజూరైన ప్రొసీడింగ్ పత్రాలను మల్లాపూర్ మండల బిజెపి పార్టీ అధ్యక్షులు గోపిడి శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో జగిత్యాల జిల్లా బిజెపి అధ్యక్షులు రాచకొండ యాదగిరి బాబు బిజెపి రాష్ట్ర నాయకులు డాక్టర్ చిట్నేని రఘు మల్లాపూర్ మండల ఇన్చార్జి శ్రీ వడ్డేపల్లి శ్రీనివాసన్, మల్లాపూర్ మండల బిజెపి ప్రబారి పీసు రాజేందర్ సంఘం సభ్యులకు అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కులాల అభ్యున్నతికి బిజెపి పార్టీ ఎంపీ అరవింద్ కృషి మరువలేదని,సంఘ భవనాల నిర్మాణానికి నిధులు మంజూరు చేస్తున్నారని అన్నారు. బిజెపి శ్రేణులు రాబోయే పంచాయతీ స్థానిక ఎలక్షన్లో గెలుపే లక్ష్యంగా పనిచేయాలని బిజెపి నాయకులు కార్యకర్తలు గడపగడప వెళ్లి కేంద్ర పథకాలను రాష్ట్ర అభివృద్ధికి అందిస్తున్న నిధుల గురించి వివరించాలని అన్నారు.

# ఇల్లు నిర్మించుకోమన్నారు బిల్లులు ఇవ్వమంటున్నారు. .

**సదాశివ నగర్ ఆగస్టు 3( జనం సాక్షి)**
కామారెడ్డి జిల్లా సదాశివనగర్ మండలం వజ్జా పల్లి గ్రామంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి ముగ్గుపోసి పనులు ప్రారంభించి నిర్మించిన ఇండ్లకు బిల్లులు ఇవ్వమని అధికారం చేతులెత్తడం ఎంతవరకు సమంజసమని ఉమ్మడి మండల మాజీ జెడ్పిటిసి పడిగెలరాజేశ్వరరావు ప్రశ్నించారు. ఒకపక్క ప్రజా పాలన గూడు లేని నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్ల పేరిట పెద్ద ఎత్తున ఇల్లు నిర్మిస్తున్నామని ప్రచారం చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వం ఆచరణలో మాత్రం నిరుపేదల బిల్లులు ఇవ్వకుండా ఇబ్బందుల పాలు చేస్తున్నారన్నారు. ఆయన ఆదివారం సదాశివనగర్ మండలం వజ్జా పల్లి గ్రామంలో పలువురు లబ్ధిదారులను కలవగా పలుఆసక్తికరమైన విషయాలు బయటకు వచ్చాయి. మండలంలోని గ్రామాన్ని ఆదర్శ గ్రామంగా ఎంపిక చేసి 100కు పైగా ఇల్లు మంజూరు చేశారు .అందులో 20 మంది లబ్ధిదారులు ఇండ్ల నిర్మాణానికి నాలుగు నెలల క్రితం క్రితం అధికారులు పోసిన ముగ్గు ప్రకారం ఇల్లు నిర్మించుకుంటున్నారు. ఆ తర్వాత ఇంటి పనులు నడుస్తుండగాఅధికారులు వచ్చి10 ఫీట్లు ఎక్కువైందని ఈ ఇండ్లను రద్దు చేస్తామని ప్రకటించడంతో లబ్ధిదారు లబోదిబోమని కన్నీళ్లు పెడుతున్నారని ఆయన ఆరోపించారు. ఈ గ్రామానికి చెందిన వికలాంగుడైన మాణిక్యరావు ఇల్లు నిర్మాణం చేపట్టి బేస్మెంట్ గోడలు పూర్తిచేసిన బిల్లులు ఇవ్వకుండా అధికారులు సతాయిస్తున్నారని బాధితుడు మాజీ జెడ్పిటిసి ముందు గొల్లుమని కన్నీళ్లు పెట్టుకున్నాడు. తనకు బిల్లు ఇప్పించవలసిందిగా స్వయానా రాష్ట్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిసిన ఫలితం దక్కలేదని ఆవేదన వ్యక్తం చేశారు .ఇదే గ్రామంలో ప్యారం లతా అనే బాధితురాలకు ముగ్గు పోసి అధికారులు ఇల్లు నిర్మాణం ప్రారంభించుకోవాలని సూచించారు ఆ బాధితురాలు నిర్మాణం చేసిన తర్వాత అదే అధికారులు తమకు ముందుగా మ్యాపు రాలేదని ఇప్పుడు మీరు నిర్మించుకున్న ఇల్లు ప్రభుత్వం నిబంధనాల కన్నా ఎక్కువ ఉందని బిల్లులు చెల్లించడం సాధ్యం కాదని సమాధానం చెబుతున్నారని మాజీ జెడ్పిటిసి కి బాధితురాలు వివరించారు ప్రభుత్వం మాటలు తప్ప క్షేత్రస్థాయిలో బాధితులకు న్యాయం చేయకపోగా ఇక ఈ ప్రభుత్వం తమను మోసం చేయడానికి మంజూరు చేశారని బాధితులు అర్థం చేసుకుని ఇల్లు నిర్మించుకోవడానికి ముందుకు రావడంలేదని ఆయన ఆరోపించారు. ఇప్పటికైనా జిల్లా యంత్రాంగం క్షేత్రస్థాయిలో పరిశీలించి నిరుపేదలైన లబ్ధిదారులకు న్యాయం చేయాలని ఆయన డిమాండ్ చేశారు ఆయన వెంట ఉత్తనూర్ పాల కేంద్రం అధ్యక్షుడు దొడ్ల రవి, కామారెడ్డి మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ ఆంజనేయులు, రామారావు, మాజీ ఉపసర్పంచ్ ప్రభాకర్ రావు, గ్రామ టిఆర్ఎస్ అధ్యక్షుడు శ్రీనివాస్, ఉద్యమకారులు గొల్ల మల్లయ్య, లక్ష్మయ్య, మైపాల్ రావు ,రాజు తదితరులు పాల్గొన్నారు



# రసవత్తరంగా పద్మశాలి ఎన్నికలు!

## అధ్యక్షులుగా భోగ రాజేశం..

**రాయికల్ ఆగస్టు3 (జనంసాక్షి):**
స్థానిక సంస్థల ఎన్నికలను తలపించేలా రాయికల్ పట్టణ పద్మశాలి సేవా సంఘం ఎన్నికలు ఆదివారం పద్మశాలి సేవా సంఘం కళ్యాణ మండపంలో జరిగాయి.అధ్యక్ష,ప్రధాన కార్యదర్శి,కోశాధికారి, ఉపాధ్యక్ష బరిలో నిలిచిన అభ్యర్థులు పోటాపోటీగా ప్రచారం నిర్వహించారు.గత పది రోజులుగా కుటుంబ సభ్యులతో కలిసి బరిలో నిలిచిన అభ్యర్థులు ఓటర్ల ఇంటింటికి వెళ్లి ఓట్లను అభ్యర్థించారు.అభ్యర్థులు అధిక ఓట్లు సంపాదించాలని ఓటర్లను ప్రసన్నం చేసేందుకు ప్రచారం చేస్తూ ఎన్నికల రోజైన ఆదివారం వృద్ధులు, వికలాంగులను ఆటోలపై తరలించి ఓటు హక్కును వినియోగింప చేశారు. పోలింగ్ కేంద్రం వద్ద బరిలో నిలిచిన అభ్యర్థులు ఏర్పాటు చేసిన ఫ్లెక్సీలు స్థానిక సంస్థల ఎన్నికలను తలపించాయి. పద్మశాలి సంఘం ఎన్నికల అధ్యక్ష బరిలో భోగ రాజేశం,గాజంగి అశోక్, ప్రధాన కార్యదర్శి బరిలో మామిడాల లక్ష్మీనారాయణ, కడకుంట్ల నరేష్,కోశాధికారిగా బరిలో ఆడెపు నరసయ్య,కడకుంట్ల ప్రభాకర్,సామల్ల సత్యనారాయణ,ఉపాధ్యక్షులుగా దాసరి గంగాధర్, మామిడాల రాజేందర్,మిట్టపెల్లి జగదీశ్వర్,శ్రీపతి లక్ష్మీనారాయణ నిలిచారు.కాగా హెూరాహెూరీగా జరిగిన ఎన్నికల్లో అధ్యక్షులుగా భోగ రాజేశం,ప్రధాన కార్యదర్శిగా కడకుంట్ల నరేష్,కోశాధికారిగా ఆడెపు నర్సయ్య,ఉపాధ్యక్షులు దాసరి గంగాధర్ లు ఎన్నికయ్యారు.ఎన్నికల అధికారులు గా దాసరి రామస్వామి,ఎలిగేటి రాజ్ కిషోర్, సింగని రామదాస్, గాజంగి రాజేశం, భూమేశ్వర్,సత్యనారాయణ, తదితరులు పాల్గొన్నారు.

# మండలంలో బిజెపి జెండా ఎగరవేయాలని బిజెపి జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి



**ముస్తాబాద్ ఆగస్టు 03 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండల కేంద్రంలోని భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో మండల అధ్యక్షులు సొల్ల క్రాంతి అధ్యక్షతన రాష్ట్ర పార్టీ ఆదేశాల మేరకు స్థానిక సంస్థల ఎన్నికల తయారీలో బాగంగా మహా సంపర్క్ అభియాన్ లో భాగంగా ముఖ్య అతిథిగా విచ్చేసిన భారతీయ జనతా పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి అంబేద్కర్ విగ్రహానికి పూల మాల వేసి ప్రారభించారు బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షులు రెడ్డబోయిన గోపి మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామీణ ప్రాంతాలలో ప్రజల బలాలు అందాలనే ఒక సంకల్పంతో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నేతృత్వంలో ఎంతో అభివృద్ధి కొనసాగుతుంది, స్థానిక ఎన్నికల్లో బిజెపి సత్తా చూపించాలి, జడ్పిటిసి ఎంపిటిసి సర్పంచి పోటీలలో బిజెపి నుంచి, మండలంలో ప్రతి గ్రామంలో బిజెపి జెండా ఎగరవేయాలని పట్టుదలతో కార్యకర్తలు పని చేయాలి, ప్రతి కార్యకర్త సైనికులాగా పనిచేయాలి పిలుపునిచ్చారు,ఈ కార్యక్రమం లో రాష్ట్ర కార్యవర్గ సభ్యులు మట్ట వెంకటేశ్వర్ రెడ్డి మండల ప్రధానకార్యదర్శి ఎదునూరి గోపి కృష్ణ, అసెంబ్లీ కన్వీనర్ కరెడ్ల మల్లారెడ్డి, జిల్లా అధికార ప్రతినిధి మల్లారపు సంతోష్ రెడ్డి,జిల్లా కౌన్సిల్ మెంబర్ మెరుగు అంజాగౌడ్,ఏళ్ల గిరి,చిట్టినేని శ్రీనివాస్ రావు,మెంగని మహేందర్,బాధ నరేష్,జిల్లెల్ల మల్లేశం,మండల ఉపాధ్యక్షులు చికోటి మహేష్,గుండవేణి తిరుపతి, బెదుర ప్రశాంత్, కమిటీగారి పద్మ, మీస శంకర్,పప్పుల శ్రీకాంత్,పున్నం అనిల్,విజయ్, చందు,మీస శ్రీను, బూత్ అధ్యక్షులు, కార్యకర్తలు పాల్గొన్నారు

# మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా వైఫల్యాలను వివరిస్తూ కరపత్రాల అందజేత



**కామారెడ్డి జిల్లా ప్రతినిది ఆగస్టు 3 (జనం సాక్షి):** బిజెపి రాష్ట్ర శాఖ పిలుపు మేరకు మహాసంపర్క్ అభియాన్ లో భాగంగా ఆదివారం కామారెడ్డి జిల్లా కేంద్రంలో ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు, సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే కాకుండా రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలు, నెరవేర్చని హామీలపై కరపత్రాలు, స్టిక్కర్ ల ద్వారా ప్రజలకు వివరించడం జరిగింది.ఈ సందర్భంగా బీజేపీ పట్టణ అధ్యక్షుడు మోటూరి శ్రీకాంత్ మాట్లాడుతూ రాష్ట్రంలో జరిగే ప్రతి అభివృద్ధి పనికి కేంద్రం అన్ని రకాల సహాయసహకాలు అందిస్తుందని, ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారుల ఖాతాల్లో కేంద్ర ప్రభుత్వం ప్రధాన మంత్రి ఆవాస యోజన పథకం ద్వారా డబ్బులు జమ చేస్తుందని, ఉపాధి హామీ పథకం కేంద్రం నిధులతో నడుస్తుందని అన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలు జరిగితే సర్పంచ్, మున్సిపల్ ఖాతాల్లో నేరుగా కేంద్ర ప్రభుత్వం డబ్బులు జమ చేస్తుందని కానీ రాష్ట్ర ప్రభుత్వం ఓటమి భయంతో ఎన్నికలు నిర్వహించక పోవడం వల్ల గ్రామాలకు నిధులు రావడం లేదన్నారు. కామారెడ్డి శాసన సభ్యులు గా కాటిపల్లి వెంకట రమణ రెడ్డి గెలిచిన తర్వాత ఎలాంటి రాజకీయ కక్ష్యలు లేకుండా నియోజకవర్గం ప్రశాంతంగా ఉందని, వెంకట రమణ రెడ్డి నిత్యం ప్రజలకు అందుబాటులో ఉంటూ ఇంటింటికి సేవలు చేస్తున్నారని గుర్తు చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలలో బీజేపీ బలపరిచిన అభ్యర్థులను గెలిపించాలని అన్నారు. అందుకు మద్దతు తెలిపే వారు 9240015366 నంబర్ కి మిస్ కాల్ ఇచ్చి బీజేపీని బలపరచాలని అన్నారు.ఈ కార్యక్రమం లో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి నరేందర్ రెడ్డి, అసెంబ్లీ కన్వీనర్ కుంటా లక్ష్మా రెడ్డి, నాయకులు శ్రీనివాస్, వేణు, రజిని కాంత్, లక్ష్మీపతి, రఘు, రాజగోపాల్, భరత్, ధనలక్ష్మి, భూమెష్, తదితరులు పాల్గొన్నారు.

# రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కేఆర్.సురేష్ రెడ్డిని కలిసిన నాగిరెడ్డిపేట్ మండల మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి



**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 3 జనంసాక్షి**
బిఆర్ఎస్ పార్టీ రాజ్యసభ ఫ్లోర్ లీడర్ కెఆర్.సురేశ్రెడ్డి నివాసం హైదరాబాదులో కామారెడ్డి జిల్లా నాగిరెడ్డిపేట మండలం మాజీ జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి మర్యాదపూర్వకంగా ఆదివారం కలిశారు.ఈ సందర్భంగా నాగిరెడ్డిపేట్ మండల జడ్పిటిసి ఉమన్నగారి మనోహర్ రెడ్డి కెఆర్. సురేశ్ రెడ్డిని శాలువతో సన్మానిం చారు. అనంతరం బిఆర్ఎస్ పార్టీ బలోపేతంపై చర్చించారు.రాబోయే సర్పంచ్,ఎంపీటీసీ,జెడ్పిటిసి ఎన్నికల్లో గులాబీ జెండాను ఎగుర వేసేందుకు బిఆర్ఎస్ పార్టీ నాయకులు గట్టిగా కృషి చేయాలని కెఆర్.సురేష్ రెడ్డి సూచించడం జరిగిందని మాజీ జెడ్పిటిసి మనోహర్ రెడ్డి తెలిపారు.కాంగ్రెస్ పార్టీని ప్రజలు ఎవరు నమ్మడం లేదని రాబోయే స్థానిక సంస్థ ఎన్నికల్లో గట్టి అభ్యర్థులను బరిలో దింపాలని కేఆర్.సురేశ్రెడ్డి తెలపడం జరిగిందన్నారు.అలాగే బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే ప్రతి ఒక్కరకి మంచి భవిష్యత్తు ఉంటుందని భరోసా ఇచ్చారన్నారు.

# తెలంగాణలో మార్పు రాలే బతుకులు మారలే

**సదాశివ నగర్ ఆగస్టు 3( జనం సాక్షి)**
సదాశివ నగర్ మండల శాఖ ఆధ్వర్యంలో భారతీయ జనతా పార్టీ పద్మాజీ వాడి ఎక్స్ రోడ్ లో స్థానిక ఎన్నికల ప్రచారంలో భాగంగా పోస్టర్ ఆవిష్కర గత అసెంబ్లీ ఎన్నికల్లో లిమార్పులి పేరుతో తెలంగాణ ప్రజలను కాంగ్రెస్ దారుణంగా మోసం చేసింది. తెలంగాణలో 10 ఏళ్ల బీఆర్ఎస్ అరాచక పాలన సాగింపుగా కాంగ్రెస్ పాలన ఉంది. నెరవేర్చని హామీలు అవినీతి విధానాలు అసమర్ధ పాలన అస్తవ్యస్త ఆర్థిక విధానాలు మరియు పేదలు,అన్నగారిన మార్గాల పట్ల నిర్లక్ష్యం తెలంగాణలో కొనసాగుతున్నందున మండల అధ్యక్షులు కుంట రాంరెడ్డి గారి ఆధ్వర్యంలో కార్యక్రమం నిర్వహించడం జరిగింది ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా జిల్లా ప్రధాన కార్యదర్శిలు గరిడే రవీందర్ రావు గారు మాట్లాడుతూ గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం అని మాట్లాడుతు బూత్ సంపర్క అభియాన్ లో భాగంగా సదాశివ నగర్ మండలంలోని అన్ని గ్రామాలలో ప్రతి ఇంటింటికి బిజెపి భూత్ అధ్యక్షుల ఆధ్వర్యంలోఅందరిని కలిసే విధంగా చూడాలని కరపత్రం, పోస్టర్ ఆవిష్కరణ చేయడం జరిగింది.

మండల ప్రధాన కార్యదర్శులు అమృత భూంరావు, చక్రధర్ గౌడ్, సీనియర్ నాయకురాలు హారిక గోపాల్ గారు,రమేష్ రెడ్డి, మండల ఉపాధ్యక్షులు సాగర్, గంగాధర్,బాలకృష్ణ, కార్యవర్గ సభ్యులు సాయి రెడ్డి, వల్లకొండ రాజిరెడ్డి, శక్తి కేంద్రం ఇన్చార్జి శ్రావణ్, శ్రవణ్, భూత్ అధ్యక్షులు దత్త రెడ్డి, సుబ్బారావు, మాజీ సర్పంచ్ ఆనంద్,రమేష్ రెడ్డి గంగాధర్ చారి, బీజేవైఎం మండల ప్రధాన కార్యదర్శి సంజీవరెడ్డి ఉపాధ్యక్షులు నవీన్ మరియు పద్మజ వాడి వివిధ పదాధికారులు బిజెపి పూర్వ పెద్దలు కార్యకర్తలు పాల్గొన్నారు.

# పార్టీలకతీతంగా మున్నూరు కాపులను గెలిపించుకోవాలి..

## మున్నూరు కాపు సంక్షేమ సంఘం నాయకులు జమ్మికుంట..



జమ్మికుంట, ఆగస్టు 3 (జనం సాక్షి):
రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రాజకీయ పార్టీలకతీతంగా మున్నూరు కాపు కుల సోదరులను గెలిపించుకోవాలని మున్నూరు కాపు సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పొనగంటి మల్లయ్య, సింగిల్ విండో అధ్యక్షులు పొనగంటి సంపత్ అన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం జమ్మికుంట పట్టణంలో దుబ్బ మల్లన్న దేవస్థానం ఆవరణలో మున్నూరు కాపు కుల బాంధవుల ప్రత్యేక సమావేశం నిర్వహించామన్నారు. అనంతరం ఇటీవల నిర్వహించిన మున్నూరు కాపు సంఘం ఎన్నికలలో మున్నూరు కాపు రాష్ట్ర ఉపాధ్యక్షులుగా పొనగంటి మల్లయ్య, జమ్మికుంట పట్టణ అధ్యక్షులు ఏబూసి శ్రీనివాస్, మండల అధ్యక్షుడు తోట లక్ష్మణ్ , పట్టణ ప్రధాన కార్యదర్శిగా ఎడ్ల రాజేందర్ లు ఏకగ్రీవంగా ఎన్నిక కాగా వారిని మున్నూరు కాపు కుల బాంధవులు శాలువాతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక సహకార సంఘం అధ్యక్షులు పొనగంటి సంపత్ , నాయకులు ఆకుల రాజేందర్ పటేల్, పొనగంటి సారంగం, కాసర్ల రాములు, మర్రి అవినాష్, పంతాటి రవీందర్ , మర్రి తిరుపతి ,పొనగంటి రవీందర్, పొనగంటి శ్రీధర్ , చంద మహేందర్, ఆకుల పోశయ్య, పూరెల్ల రాకేష్ తదితరులు పాల్గొన్నారు.

# కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ సర్వసభ సమావేశంలో పలు తీర్మానాలు ఆమోదం

## బ్యాంక్ సభ్యత్వం నుండి 15 మంది సభ్యుల తొలగింపు..

## కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి..





**కరీంనగర్ జిల్లా బ్యూరో, ఆగస్టు 03 (జనంసాక్షి) :**
కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ వారి సర్వసభ సమావేశం ఆదివారం రోజు కరీంనగర్ రెవెన్యూ గార్డెన్స్ లో నిర్వహించిన్నారు. ఈ సభకు చైర్మన్ గడ్డం విలాస్ రెడ్డి అధ్యక్షతన జరిగిన సమావేశంలో పాలకవర్గ సభ్యులతో పాటు సభ్యులు పాల్గొన్నారు. ఈ సమావేశంలో బ్యాంక్ సీఈఓ బ్యాంకు ఆస్తులు, అప్పులు వివరాలు తెలిపారు. అనంతరం కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ (అధ్యక్షులు) మాట్లాడుతూ... పలు తీర్మానాలు ప్రవేశపెట్టారు. ఇట్టి తీర్మానంలో హైకోర్టు వారి తీర్పును సభ ముందు నుంచి (21549 ఆఫ్ 2025) సభ్యుల నుంచి ఆమోదం తీసుకొన్నామని, తీర్మానాన్ని ఆమోదింప చేసుకున్నామని వారు తెలిపారు. ఈ తీర్మానం ప్రకారం గత కమిటీ 2007 నుండి 2017 వరకు ఉన్న పాలకవర్గ సభ్యులైన ఈ క్రింది 15 మంది సభ్యులను సభ్యత్వం నుండి తొలగించుటకు సభ ఆమోదం పొందినామని కరీంనగర్ సహకార అర్బన్ బ్యాంక్ లిమిటెడ్ చైర్మన్ గడ్డం విలాస రెడ్డి తెలిపారు. ఈ తీర్మానంలో సభ్యత్వం తొలగించిన వారి పేర్లు కర్ర రాజశేఖర్, ఎండి షమియోద్దీన్, ఈ. లక్ష్మణ్ రాజు, వరాల జ్యోతి, దేశ వేదాద్రి అనురాగ్ కుమార్, కె. రవి, సరళ, ప్రసాద్, వజీర్, తాటికొండ భాస్కర్, భాషేటి కిషన్, బొమ్మరాది సాయి కృష్ణ, దునిగంటి సంపత్, తాడ వీరారెడ్డి, ముత్తసాని క్రాంతి లు ఉన్నారు. వారిని బ్యాంకు సభ్యత్వం నుండి శాశ్వతంగా తొలగించడానికి సభ ఆమోదం పొందామని గడ్డం విలాస్ రెడ్డి తెలిపారు. అలాగే బైలా నంబర్ టు కు సంబంధించి గతంలో ఉన్న బైలా ప్రకారం వ్యవహారిక విస్తీర్ణం ఉమ్మడి కరీంనగర్ జిల్లా ఉన్నదానిని పాత బైలా ప్రకారం 10 కిలోమీటర్లు గా సభ ఆమోదం తెలిపినది. ఎక్కడైతే బ్రాంచ్ ఓపెన్ చేస్తమో ఆ బ్రాంచ్ చుట్టుపక్కల పది కిలోమీటర్లు అని అర్థం అని వారు తెలిపారు. ఈ సమావేశంలో మడుపు మోహన్, ముక్క భాస్కర్, రేగొండ సందీప్, మూల లక్ష్మి, విద్యాసాగర్, మంగి రవీందర్, నాగుల సతీష్, మార్గరాజు, గంజి అంజయ్య తో పాటు బ్యాంక్ సీఈవో నునుగొండ శ్రీనివాస్, కళ్యాణ ఆగయ, బొమ్మ ఈశ్వర్ గౌడ్, బ్యాంకు సభ్యులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# ఈనెల 13న చలో హైదరాబాద్

**ముస్తాబాద్ ఆగస్టు 03 (జనంసాక్షి):**
ముస్తాబాద్ మండలంలోని వివిధ గ్రామాలలో ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు. కోమ్మేట రాజు ఆధ్వర్యంలో గ్రామాలు ఈనెల 13న చలో హైదరాబాద్ కార్యక్రమాన్ని విజయవంతం చేయడానికి జన సమీకరణ కోసం అవగాహన సదస్సులు నిర్వహించారు సందర్భంగా మాట్లాడుతూ, మహా గర్జనను విజయవంతం చేయడానికి కదలిరండి,వృద్ధులకు వితంతులకు బోదకాలు ఉన్నవారు బీడీ కార్మికులు ఒంటరి మహిళలకు 4000 పెన్షన్మరియు వికలాంగులకు 6000 పెన్షన్ పెంచుతామని ఎలక్షన్ టైం లో ముఖ్యమంత్రి గారు ఇచ్చిన మాటను నిలబెట్టుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రతి గ్రామంలో పెన్షన్ దారులను ఏకం చేస్తూ చలో హైదరాబాదులో జరుగు సభను విజయవంతం చేయడం కోసం పిలుపునిస్తున్నాం..

**మా ప్రభుత్వం వస్తేవెంటనే 2000 ఉన్న పింఛన్లు 4000 పెంచుతాం**
4000 ఉన్న పింఛను 6000 పెంచుతామని వికలాంగులకు మాట ఇచ్చి తప్పిన ప్రభుత్వంపై పద్మశ్రీ గౌరవ మందకృష్ణ మాదిగ గారు పోరాటం చేయడానికి సిద్ధపడ్డాడు అందుకని ఆగస్టు 13న లక్షలాది మందితో మహాగర్జనను ఏర్పాటు చేయడం జరుగుతుంది ఆ సభను విజయవంతం చేయడం కొరకు మండలాలలో ఉన్న అన్ని గ్రామాల పెన్షన్ దారులు కొత్తగా అప్లై చేసుకున్న పెన్షన్ దారులు జిల్లాలో ఉన్న ప్రతి పెన్షన్ దారులు అర్హత ఉండి పెన్షన్ అప్లై చేసుకున్న వాళ్లందరూ కూడా హైదరాబాద్కు వచ్చి సభను విజయవంతం చేయాలని విజ్ఞప్తి చేస్తున్నాం అర్హులైన ప్రతి పెన్షన్దారునికి పెన్షన్ ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నాం , ఈ కార్యక్రమంలో జిల్లా ఎమ్మార్పీఎస్ నాయకులు చుంచు మల్లన్న , ముక్క మల్లయ్య, ముక్క నర్సింలు, పాల్గొన్నారు.



# ప్రభుత్వ పాఠశాలల ,ఉపాధ్యాయుల సమస్యలపై ఐక్యంగా పోరాడుదాం

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనంసాక్షి)**
5న కామారెడ్డి జిల్లా కేంద్రంలోని మున్సిపల్ ముందు జరిగే యు.ఎస్.పి.సి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ ధర్నా కు మద్దతు ఇవ్వాలని,బామ్ సెఫ్, అంబెడ్కర్ యువజన సంఘం,ఇండియన్ లాయర్స్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్, లాంబాడహక్కుల పోరాట సమితి,బహుజన సంఘాల ఐక్యవేదిక, బీసీ సంక్షేమ సంఘం, భారత్ ముక్తి మోర్చా, బహుజన విద్యార్థి మోర్చా, శనివారం నాయకులను కోరడం జరిగింది. ఈ ధర్నాకు మద్దతుగా ఈ సంఘాల నాయకులు సంపూర్ణ మద్దతును ప్రకటించి ఉద్యమంలో పాల్గొని విజయవంతం చేస్తామని ఆదివారం ప్రకటించి కరపత్రాలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ఆకులబాబు టీఎస్ యుటిఎఫ్ నాయకులు దాస్ రాం నాయక్ మాట్లాడుతూ కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఉద్దేశ పూర్వకంగానే ప్రభుత్వ విద్యను ప్రజలకు అందకుండా చేస్తుందని అన్నారు.రెవల్లి శంకర్ మాట్లాడుతూ, ప్రయివేటు ,కార్పొరేట్ వ్యవస్థలకు విచ్చలవిడిగా అనుమతి ఇస్తూ ప్రభుత్వ రంగాలను నిర్వీర్యం చేస్తున్నాయని అందుకే వాటిని కాపాడుకోవడానికి ఐక్యంగా ప్రజలందరూ ముందుకు వచ్చి పోరాటం చేయాలని పిలుపునిచ్చారు. ఎస్యుటిఎఫ్ నాయకులు ఆకుల బాబు మాట్లాడుతూ ఉద్యోగులకు హెల్త్ కార్డులు పనిచేయక ప్రయివేటు హెల్త్ ఇన్సూరెన్స్ పాలసీలు తీసుకొని ఆర్థిక భారాన్ని మోస్తున్నారు, మరియు పెండింగ్ బిల్లులు, డి ఎ లు, ఈ ఆర్ సి, ఇవ్వకుండా ఉద్యోగులపై సవతి తల్లి ప్రేమను చూపిస్తోంది అని విమర్శించారు..బామ్ సెఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుబాసి నరేందర్ మాట్లాడుతూ పాఠశాలల్లో మౌలిక వసతులు కల్పించాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో యు.ఎస్.పి.సి జిల్లా నాయకులు ఆకుల బాబు, బామ్ సెఫ్ రాష్ట్ర అధ్యక్షులు దుబాసి నరేందర్ ,ఎల్ పి హెచ్ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి శాంసన్, భారత్ ముక్తి మోర్చా రాష్ట్ర అధ్యక్షులు రెవల్లి శంకర్, లంబాడా హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు దాస్ రాం నాయక్,అంబెడ్కర్ సంఘం జిల్లా అధ్యక్షులు కొత్తొల్ల గంగారాం, కొత్తపల్లి మల్లన్న, ముస్లింమోర్చా రాష్ట్ర అధ్యక్షులు ఫహీమోద్దీన్, బహుజన సంఘాల ఐక్యవేదిక జిల్లా కన్వీనర్ క్యాతం సిద్దరములు,,బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు సాప శివరాములు,,భారత్ బహుజన విద్యార్థి మోర్చా రాష్ట్ర కన్వీనర్ రవితేజ, ఎల్ హెచ్ పి ఎస్ జిల్లా అధ్యక్షులు గణేష్ నాయక్, టీఎస్ యుటిఎఫ్ జిల్లా ఉపాధ్యక్షులు సాయి గౌతం,నాంపల్లి తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలను, అన్యాయాన్ని వివరించిన బిజెపి నాయకులు

**నాగిరెడ్డిపేట్,ఆగస్టు 3 జనంసాక్షి**
భారతీయ జనతా పార్టీ మండల శాఖ ఆధ్వర్యంలో ఆదివారం స్థానిక ఎన్నికల కార్యాచారణలో భాగంగా స్థానిక సంస్థల నాగిరెడ్డిపెట్ ప్రభారీ ప్రముఖ శాస్త్రవేత్త రాష్ట్ర నాయకులు పైడి ఎల్లారెడ్డి చేతుల మీదుగా పోలింగ్ బూత్ సంపర్క్ అభియాన్ బ్రోచర్ ఆవిష్కరణ చేసారు.అనంతరం గోపాల్పేట్ గ్రామంలో ఇంటింటికీ వెళ్లి నరేంద్ర మోడీ ప్రభుత్వం చేస్తున్న సంక్షేమ పథకాల గురించి వివరించడం జరిగింది.అలాగే కాంగ్రెస్ ప్రభుత్వం మోసపూరిత హామీలతో ప్రజలకు చేస్తున్న అన్యాయాన్ని తెలియజేయడం జరిగింది. అనంతరం నాగిరెడ్డిపెట్ మండలానికి ఇటీవల నూతనంగా వచ్చిన ఎస్సై భార్గవ్ గౌడ్ని సన్మానించారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు శ్రీనివాస్ జిల్లా కార్యవర్గ సభ్యులు హనుమాన్లు, నరేందర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శిలు కిషన్ భాస్కర్, ఉపాధ్యక్షులు, ఈశ్వర్,శేఖర్,రాజ గంగాధర్,వెంకట్ రెడ్డి, నాయకులు, కృష్ణ అంజయ్య,విష్ణు, సిద్దిరాములు,రాజు,వెంకట్ రాములు,భావేశ్ యాదగిరి, విజయ్ గౌడ్,కినేష్,రాజు బూత్ అధ్యక్షులు,బుచ్చిరెడ్డి, నారాయణ,సాయి బాబా, నారాయణ, గోపాల్, శివ కుమార్, రాములు, సాయిలు, రాజు, గోపాల్, అనిల్రెడ్డి, బల్ సింగ్, సురేందర్ పాల్గొన్నారు.

## గంజాయి మొక్కలు పెంచుతున్న నిందితుడు అరెస్ట్

ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఈ తనిఖీలో నిందితుడు మొతుకు రాజు (వయస్సు: 24 సం) 4 గంజాయి మొక్కలను అక్రమంగా సాగు చేస్తున్నట్లు గుర్తించారు. స్వాధీనం చేసుకున్న మొక్కల బరువు సుమారు 241 గ్రాములు ఉంటుంది.నిందితుడిని అదుపులోకి తీసుకొని రూరల్ పోలీస్ స్టేషన్కు అప్పగించి, సంబంధిత సెక్షన్ల కింద కేసు నమోదు చేసి దర్యాప్తు ప్రారంభించామని సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ తెలిపారు.
ఈ సందర్భంగా సిసిఎస్ ఇన్స్పెక్టర్ శ్రీనివాస్ మాట్లాడుతూ జిల్లా ఎస్పీ అశోక్ కుమార్ ఐపిఎస్ గారి ఆదేశాల మేరకు జిల్లాలోని అన్ని రకాల అక్రమ కార్యకలాపాలపై కఠినంగా చర్యలు తీసుకుంటూ, నిరంతరం నిఘా పెట్టి తనిఖీలు నిర్వహిస్తున్నామని అన్నారు. మత్తుపదార్థాల వ్యసనాన్ని నివారించేందుకు ఇలాంటి దాడులు కొనసాగుతాయని స్పష్టం చేశారు. గంజాయి సాగు, రవాణా, వినియోగంపై కఠిన చర్యలు తీసుకుంటామని, ఇలాంటి అక్రమ కార్యకలాపాల్లో పాల్గొనే వారి సమాచారం అందించాల్సిందిగా ప్రజలను కోరారు.

# ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం

## రక్తదానానికి ముందుకు రావడం అభినందనీయం



**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనంసాక్షి)**
కామారెడ్డి జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేటు వైద్యశాలలో బి పాజిటివ్ రక్తం అవసరం కావడంతో సహకార బ్యాంకులో సహాయ మేనేజర్ గా విధులు నిర్వహిస్తున్న ఎల్లారెడ్డి కేంద్రానికి చెందిన లింగయ్య గారి సాయి ప్రణీత్ గౌడ్ మానవత దృక్పథంతో ముందుకు వచ్చి రక్తదానం చేసి ప్రాణదాతగా నిలిచారని ఐవిఎఫ్ సేవాదళ్ రాష్ట్ర చైర్మన్,రెడ్ క్రాస్ జిల్లా సమన్వయకర్త డాక్టర్ బాలు తెలియజేశారు.ఈ సందర్భంగా డాక్టర్ బాలు మాట్లాడుతూ ప్రపంచవ్యాప్తంగా ప్రతి సెకనుకు రెండు యూనిట్ల రక్తం అవసరం ఉన్నదని ప్రతిరోజు 30 మిలియన్ల రక్తాన్ని వివిధ అత్యవసర పరిస్థితుల్లో ఉన్నవారికి అందజేయడం జరుగుతుందని అన్నారు. 2007లో ఆపదలో ఉన్న వారికి రక్తాన్ని అందజేయడం కోసం ప్రారంభించిన రక్తదాన కార్యక్రమాలు నేటికీ రాష్ట్రమంతా విస్తరించి ప్రతిరోజు ఐదు నుండి పదిమందికి సకాలంలో రక్తాన్ని అందజేయడానికి కృషి చేస్తున్నామని రక్త దాతలు చేస్తున్న సేవలు వెలకట్టలేనివని ఎలాంటి సంబంధం లేకపోయినా రక్తసంబంధంతో ప్రాణదాతలుగా నిలుస్తున్న రక్తదాతలందరికీ కృతజ్ఞతలు తెలియజేశారు, రక్తదానం చేసిన సాయి ప్రణీత్ కి ప్రశంస పత్రాన్ని అందజేయడం జరిగింది.ఈ కార్యక్రమంలో కామారెడ్డి రక్తదాతల సమూహ ఉపాధ్యక్షులు పర్శ వెంకటరమణ, లింగయ్య గారి మహేందర్ గౌడ్ లు పాల్గొనడం జరిగింది.

# ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపిణీ జరగలేదు

## ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయి



**రాజన్న సిరిసిల్ల జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనంసాక్షి)**
వేములవాడలో శనివారం నిరుపేదలకు పంపిణీ చేసిన 144 ఇండ్ల పత్రాల మంజూరి ప్రభుత్వ నిబంధనల ప్రకారం పంపిణీ జరగలేదని,ఇండ్ల పంపిణీలో పూర్తిగా అవకతవకలు జరిగాయని బిఆర్ఎస్ నాయకులు ఆరోపించారు.ఆదివారం విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ నాయకులు మాట్లాడుతూ డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల పంపిణీలో సగానికి పైగా కాంగ్రెస్ నాయకులకు, బంధువులకు, మద్దతుదారులకే ఇండ్లు కేటాయించారన్నారు.పారదర్శకంగా లేని ఇండ్ల పంపిణీలో కచ్చితంగా న్యాయపరమైన పోరాటం చేస్తమన్నారు.నిర్మాణం సగంలోనే ఉండగా కేవలం రానున్న మున్సిపల్ ఓట్ల కోసం మాత్రమే పంపిణీ చేయడం సరికాదన్నారు.మీకు నిరుపేద ప్రజల పట్ల ప్రేమ అభిమానం ఉంటే నిర్మాణాలు పూర్తి చేసి ఇచ్చి ఉంటే మేము పూర్తిస్థాయిలో స్వాగతించే వారమన్నారు.అన్ని సామాజిక వర్గాలకు రిజర్వేషన్ల ఆధారంగా పంచల్సి ఉండేదని,అధికారులు కూడ ఇందులో తప్పులు చేశారన్నారు. రాష్ట్రవ్యాప్తంగా ప్రజా పాలనలో భాగంగా వేములవాడ పురపాలక సంఘం పరిధిలో 28- 12- 2023 నుండి 6- 01- 2024 వరకు దరఖాస్తులను స్వీకరించమని,వచ్చిన దరఖాస్తులను 21- 01- 2025 నుండి నాలుగు రోజులపాటు వార్డుల వారిగా సభలను ఏర్పాటు చేసి లబ్ధిదారులను గుర్తించిన విషయం మర్చిపోయారా అని ప్రశ్నించారు.ఒక్కోక వార్డులో సుమారు 60 నుండి 70 మంది లబ్ధిదారులు ఉండగా కేవలం వార్డుకు ఇందిరమ్మ కమిటీ ద్వారా ఐదుగురిని ఎంపిక చేయడం మిగతా వారిని ఎలా సర్దుబాటు చేస్తారనేది ప్రజలను గందరగోళాన్ని గురిచేస్తున్నారన్నారు.అన్ని సామాజిక వర్గాల న్యాయం చేకూరి విధంగా చేపట్టాల్సిన ఇండ్ల పంపిణీలో పూర్తిగా ఇందిరమ్మ కమిటీల ద్వారా చేయడం వారి సొంత ప్రయోజనాల కోసం చేసినట్లుగా ఉందని ఆరోపించారు. మున్సిపల్ పరిధిలో అనేకమంది నిరుపేదలు ఉంటే కచ్చితంగా నిబంధనలు పాటించాల్సి ఉండగా పూర్తిస్థాయిలో పక్షపాతంగా వ్యవహరించారన్నారు. అధికారంలోకి వచ్చి 20 మాసాల్లో కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వ పాలనలో కనీసం ఒక అభివృద్ధి ఒక్కటి కూడా వేములవాడ పురపాలక సంఘంలో కనిపించడం లేదన్నారు.అభివృద్ధి పేరుతో ప్రధాన రహదారులకు కూల్చిన వాటిని కూడా 50 రోజులుగా తొలగించ లేదంటే మీ పనితనం తెలిసి పోయిందన్నారు. గత ప్రభుత్వ హయాంలో కేటీఆర్ సహకారం తో చేసిన అభివృద్ధి పనులు ఇప్పటికీ కనిపిస్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలోమాజీ సెస్ డైరెక్టర్ రామతీర్థపు రాజు, పార్టీ పట్టణ ప్రధాన కార్యదర్శి కందుల క్రాంతి కుమార్,మాజీ కౌన్సిలర్లు నిమ్మ శెట్టి విజయ్,సిరిగిరి చందు, జోగిని శంకర్, నాయకులు వాసాల శ్రీనివాస్,నీరటి మల్లేశం,కృపాల్, వెంకట్ రెడ్డి,పోతు అనిల్ కుమార్,పర్వేజ్, రాకేష్ ,సాయి,రఫీక్, దిలీప్ పాల్గొన్నారు.

## అక్రమంగా డివైడర్ పగలగొట్టిన

# గుర్తు తెలియని వ్యక్తులు



**చొప్పదండి, ఆగస్టు 3 ( జనంసాక్షి):**
చొప్పదండి పట్టణంలో చేపడుతున్న సెంట్రల్ లైటింగ్ పనులలో భాగంగా నిర్మాణం చేసిన డివైడర్ను శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టారు .మేజర్ గ్రామపంచాయతీ గా ఉన్న చొప్పదండి పట్టణం ను మున్సిపల్ గా అప్గ్రేట్ చేసిన అనంతరం సుందరీ కరణంలో భాగంగా 33 కోట్లతో చేస్తున్న సెంటర్ లైటింగ్ పనులలో నిర్మాణం చేసిన డివైడర్ను పట్టణంలోని కేడీసీసీ బ్యాంక్ ఎదురుగా శనివారం రాత్రి గుర్తు తెలియని వ్యక్తులు పగలగొట్టడం సోషనీయం. కోట్ల రూపాయలతో నిర్మాణం చేస్తున్న సెంట్రల్ లైటింగ్ పనులకు ఆటంకం కలిగించే విధంగా డివైడర్ను పగలగొట్టి ప్రభుత్వ ధనాన్ని నిర్వీర్యం చేసిన గుర్తు తెలియని వ్యక్తులను వెంటనే పట్టుకొని వారిపై చర్య తీసుకోవాలని స్థానికులు కోరుతున్నారు .ఈ విషయంపై మున్సిపల్ కమిషనర్ నాగరాజును సంప్రదించగా డివైడర్ పగలగొట్టిన వ్యక్తులను గుర్తించి వారిపై తగిన చర్య తీసుకుంటామని పేర్కొన్నారు.

# గ్రామీణ వికాసం బిజెపితోనే సాధ్యం

## బిజెపి జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి



**వీణవంక ఆగస్టు 3(జనంసాక్షి)**
వీణవంక భారతీయ జనతా పార్టీ రాష్ట్ర శాఖ పిలుపుమేరకు ఈనెల 3,4,తేదీన కరీంనగర్ జిల్లాలో తలపెట్టిన ఇంటింటికి ఘర్ ఘర్ బిజెపి బిజెపి ప్రతి ఇంటికి కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని బిజెపి పార్టీ జిల్లా అధ్యక్షుడు గంగాడి కృష్ణారెడ్డి పిలుపునిచ్చారు.వీణవంక మండలంలోని బేతిగల్ లో బిజెపి మండల అధ్యక్షుడు బత్తిని నరేష్ గౌడ్ ఆధ్వర్యంలో ఘర్ ఘర్ బిజెపి ప్రోగ్రాం నిర్వహించారు.ఇట్టి కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన గంగాడి కృష్ణారెడ్డి మాట్లాడుతూ మహా సంపర్క్ అభియాన్ కార్యక్రమంలో భాగంగా ఆగస్టు 3 ఆగస్టు4, 2025 వరకు తెలంగాణ వ్యాప్తంగా ఇంటింటికి బిజెపి ప్రతి ఇంటికి పోలింగ్ బూత్ అధ్యక్షుడు కార్యక్రమం చేపట్టాలని రాష్ట్ర పార్టీ పిలుపునిచ్చిందని తెలిపారు.ముఖ్యంగా ప్రధాని నరేంద్ర మోదీ పాలనలో సాధించిన ప్రగతిని, చేపట్టిన అభివృద్ధి పనులు,సంక్షేమ పథకాలపై ప్రజలకు అవగాహన కల్పించడమే బిజెపి ముఖ్య ఉద్దేశమన్నారు.బిజెపి ఆధ్వర్యంలో మహా సంపర్క్ అభియాన్ విస్తృత కార్యక్రమమని, ఇది కేవలం ఓ ప్రచార కార్యక్రమం కాదని స్థానిక సంస్థల ఎన్నికల్లో విజయం సాధించడానికి,బూత్ స్థాయి నుంచి జిల్లా స్థాయివరకు పార్టీని సంసిద్ధం చేయడానికి చేపట్టిన కార్యాచరణ అని చెప్పారు.ఈ ప్రోగ్రాం ద్వారా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రతి ఇంటికి వెళ్ళబోతున్నారని తెలిపారు.ఈ వివరాలన్నింటినీ ప్రజలకు తెలియజేస్తామన్నారు.మొక్కలు నాటే కార్యక్రమాల నుంచి మొదలుకొని, ప్రధానమంత్రి గ్రామీణ సడక్ యోజన కింద రోడ్ల విస్తరణ వరకు అనేక కార్యక్రమాలు అమలవుతున్నాయి. ప్రధానమంత్రి కిసాన్ సమ్మాన్ నిధులను విడుదల చేసి రైతు కుటుంబాలను ఆదుకుంటుంది మోడీ ప్రభుత్వమేనన్నారు. గ్రామీణ వికాసం బీజేపీతోనే సాధ్యం అనే నినాదంతో ప్రతి గ్రామాన్ని చేరుకోవడం జరుగుతుందన్నారు.ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి నరసింహారాజు, జిల్లా కార్యవర్గ సభ్యులు గొట్టుముక్కుల సంపత్ రావు,కిసాన్ ప్రధాన కార్యదర్శి మాడుగురి సమ్మిరెడ్డి,మాజీ మండల అధ్యక్షులు సిలువేరు గణపతి,రామిడి ఆదిరెడ్డి,పెద్ది మల్లారెడ్డి,ఆరిచర్ల రాజు,దాసరి భాస్కర్,ముత్యాల రవీందర్,మడికొండ వెంకన్న,ఉడుత కుమార్,కొండల్ రెడ్డి,దేవాల్ రెడ్డి,నాని, మధునయ్య బూత్ అధ్యక్షుడు ఐలయ్య,మడ్డి శ్రీకాంత్,నాగరాజ్, తోపాటు నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

### సీఎంఆర్ చెక్కులు పంపిణీ చేసిన ఎమ్మెల్సీ రమణ

జగిత్యాల్ బ్యూరో, ఆగస్టు 3, ( జనం సాక్షి )
జగిత్యాల జిల్లాకు చెందిన ఎనమిది మంది లబ్బిదారులకు సీఎం సహాయ నిధి ద్వారా మంజూరైన 1 లక్ష 60 వేల రూపాయలు విలువగల చెక్కులను జగిత్యాల ఎమ్మెల్సీ క్యాంపు కార్యాలయంలో ఉమ్మడి కరీంనగర్ జిల్లా స్థానిక సంస్థల ఎమ్మెల్సీ ఎల్ రమణ లబ్ధిదారులకు అందజేశారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ కొలుముల రమణ,మాజీ పాక్స్ ఛైర్మన్ సాగి సత్యం రావు, వొళ్ళెం మల్లేశం, అల్లాల ఆనంద్ రావు,వొళ్ళాల గంగాధర్, దయ్యాల మల్లారెడ్డి, కోరుకంటి రాము, కుడిక్యాల సర్వేశ్వర్ ,తేలు రాజు,ఆరవెల్లి లక్మన్,గంగిపెల్లి వేణుమాధవ్, తుమ్మ గంగాధర్,గంగిపెల్లి శేకర్,నీలి ప్రతాప్,గంగిపెల్లి పవన్ కుమార్,గాజుల శ్రీనివాస్, అజ్హర్, చెట్టే రమేష్ తదితరులు పాల్గొన్నారు.

### వినియోగ దారులకు నాణ్యమైన భోజనం అందించాలి

### కాంగ్రెస్ నాయకుడు జువ్వాడి కృష్ణ రావు

**మెట్ పల్లి, ఆగస్టు 03, (జనంసాక్షి)**
రెస్టారెంట్ కు వచ్చే వినియోగదారులకు నాణ్యమైన భోజనాన్ని అందించాలని కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర సీనియర్ నాయకులు జువ్వాడి కృష్ణ రావు అన్నారు. ఆదివారం రాంపెల్లి నాగేశ్వర్ పట్టణంలోని కొత్త బస్టాండ్ ఎదురుగా ఏర్పాటు చేసిన గౌరమ్మ వంటిల్లు రెస్టారెంట్, మెస్ ను కృష్ణారావు ప్రారంభించారు. ఈ సందర్భంగా రెస్టారెంట్ కిచెన్, పరిసరాలను పరిశీలించారు. యువత వ్యాపారాలు చేస్తూ ఉపాధిని పొందుతూ ఉన్నతంగా ఎదగాలని అన్నారు. రెస్టారెంట్ లో నాణ్యమైన భోజనాన్ని అందించి వినియోగదారుల ఆధార అభిమానాలు పొందాలని నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పట్టణ అధ్యక్షుడు జెట్టి లింగం, మండల అధ్యక్షుడు తిప్పిరెడ్డి అంజి రెడ్డి, కాంగ్రెస్ నాయకులు బెజ్జారపు శ్రీనివాస్, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు జెట్టి లక్ష్మణ్, మండల అధ్యక్షుడు పుల్లూరి వెంకటేష్, కంబ సురేష్, ప్రెస్ క్లబ్ ప్రింట్ మీడియా అధ్యక్షుడు భూరం సంజీవ్, ప్రధాన కార్యదర్శి మహ్మద్ అజీమ్, మాజీ అధ్యక్షుడు ఆగ సురేష్, అమ్మచారిటబుల్ ట్రస్ట్ ఫౌండర్ పుల్ల శ్రీనివాస్ గౌడ్, ఏనుగందుల ఉదయ్ కుమార్, తోట అజయ్, హరీష్ హిందూ, నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్వర్ణకార సంఘం

# కరపత్రం ఆవిష్కరణ

**జగిత్యాల బ్యూరో, ఆగస్టు 3,( జనం సాక్షి )**
జగిత్యాల జిల్లా స్వర్ణ కార సంఘము కరపత్ర ఆవిష్కరణ, సభ్యత్వ నమోదు కార్యక్రమం జిల్లా స్వర్ణకార సంఘం ఆధ్వర్యంలో ప్రారంభించారు.
ఈ కార్యక్రమం లో కుల పెద్దలు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో జగిత్యాల జిల్లా స్వర్ణకార సమాజం యొక్క ఉనికిని అస్థిత్వానికి నాటి నుండి నేటి వరకు అగ్రస్థానంగా ఉంటు వస్తుందని , వృత్తిపరంగా మనం ఒక్క చోట చేరి మన సత్తాను మన అస్థిత్వాన్ని చాటాల్సిన సమయం అసన్నమైందని, కలిసికట్టుగా నిలబడడం అనివార్యంగా మారిందని, ఇప్పటికి జిల్లాలో దశాబ్ద కాలం వెనక్కి వెళ్ళి పోయాం అలాగే 9 సంవత్సరాల క్రితం జిల్లా ఎన్నికల్లో 2058 ఓట్లు ఉండగా నేడు అవి 424 ఓట్లకు కుదించబడి దాదాపు 1634 మంది సభ్యుల ఓటు హక్కులను హరించారని, ఇలా ఎందరో ముఖ్యమైన సంఘానికి ఎంతో సేవ చేసిన పెద్దలను విస్మరించడం హాస్యాస్పదమని వారిని అగౌరవపరచడమే అవుతుందని అన్నారు. ఇలాంటి తప్పిదాలు జరగడంతో ఓటు హక్కులు కోల్పోయిన వారి మనోవేదన నుండి ఈ సంఘము (జగిత్యాల జిల్లా స్వర్ణకార సంఘము) (రి.నెం. 455-2025) రిజిస్ట్రేషన్ తో ఆవిర్భవించిందని తెలిపారు.ఈ కార్యక్రమం లో జగిత్యాల జిల్లా సంఘము అధ్యక్షులు ఇల్లేందుల రాజు, జిల్లా ప్రధాన కార్యదర్శి గాలిపెల్లి గంగాప్రసాద్, జిల్లాఉపాధ్యక్షులుబొందుకూరి అగయ్య, సహాయకార్యదర్శి భూమాచారి, కోశాధికారి బెజ్జారపు శ్రీధర్ కుమార్ , కార్యవర్గ సభ్యులు కట్ట నవీన్ కుమార్ ,ఈశ్వరోజు శ్రీకాంత్ , కుల పెద్దలు వంగల సంజీవ్ ,కట్ట విజయ్, కత్రోజు అజయ్, ఇల్లేందుల శ్రీనివాస్,ఇల్లేందుల బ్రమ్మయ్య, తునికి వెంకటాచారి, కోటగిరి వేణుమానోహర్, తుమ్మనపెల్లి గంగాధర్, వంగళ రామస్వామి, తుమ్మనపెల్లి రవి, పాంచాల శ్రీనివాస్, కడార్ల రవి కుమార్, సింహారాజు శ్రీనివాస్, గుగ్గిళ్ల రమణ, మారుతీ, ఎగ్యారపు ఆనందం, కత్రోజు వినయ్, మరియు జిల్లా స్వర్ణ కార సభ్యులు, కుల బంధావులు పాల్గొన్నారు.



# పదవి విరమణ పొందిన రాజంకు సన్మానం

**కాలువ లష్కర్ గా ,గ్యాంగ్ మెన్ గా చేసిన రాజం సేవలు మరవలేం**

**ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్**



**ఇబ్రహీంపట్నం, ఆగస్ట్ 03,(జనం సాక్షి)**
కాలువ లష్కర్ గా ,గ్యాంగ్ మెన్ గా చేసిన గుడ్ల రాజం సేవలు మరవలేమని ఇబ్రహింపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ అన్నారు. అదివారం ఇబ్రహింపట్నం మండలం లోని వేములకుర్తి గ్రామంలో పదవి విరమణ పోందిన గుడ్ల రాజం కు రైతు సంఘాల నాయకులు రాధరపు ప్రభాకర్ ,రైతులు సన్మాణ కార్యక్రమం నిర్వహించి గుడ్ల రాజం (జివరత్నం) ను శాలువతో సన్మాణించి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ గుమ్మల రమేష్ మాట్లాడుతూ రాజం గత కొన్ని సంవత్సరాల నుండి గంగనాల మాటు కాలువ లష్కర్ గా అయకట్టు రైతులు సేవలందించి,ఎస్సారెస్పీ కాలువ గ్యాంగ్ మెన్ గా ఎదిగా కాలువ పరిధిలో సేవలందించి ఇటీవల పదవి విరమణ పొందడం అభినందనీయమన్నారు. రాజం సేవలు రైతులు మరువలేవని గుర్తు చేశారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహింపట్నం మార్కెట్ డైరెక్టర్ గుమ్మల రమేష్, రైతు నాయకులు రాధరపు ప్రభాకర్, రైతులు తులి రాజేంధర్, పట్నం నర్సయ్య, అరె మల్లయ్య,దోనికెన మహేంధర్, అడ్వాల నడ్పి రాజం,కర్క బలరాం తదితరులు పాల్గొన్నారు.

## రేపు కామారెడ్డికి ప్రతీ ఒక్కరూ కదలిరావాలి

**నిజామాబాద్ జిల్లా బ్యూరో ఆగస్టు 03 (జనం సాక్షి) :**



మాదిగ రిజర్వేషన్ పోరాట సమితి (ఎంఆర్పీయస్) వ్యవస్థాపక అధ్యక్షులు పద్మశ్రీ మంద కృష్ణ మాదిగ మంగళవారం రోజున కామారెడ్డికి విచేస్తున్నందున ఆసరా పింఛన్ దారులు, ఎంఆర్పీయస్ నాయకులు, అనుబంధ సంఘాల నాయకులు ప్రతీ ఒక్కరూ కదిలిరావాలని ఎంఆర్పీయస్ బీర్కూర్ మండల సీనియర్ నాయకులు మెక్క శివరాజ్ అన్నారు. ఈ సందర్భంగా అయన ఆదివారం పత్రికా ప్రకటన విడుదల చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు అదేవిదంగా ఆసరా పింఛన్ దారులకు ఇచ్చిన హామీలను వెంటనే నెరవేర్చాలని అన్నారు. వాటి సాధనలో భాగంగా పోరాటం చేస్తూ, ప్రభుత్వాన్ని ఎండగట్టే కార్యక్రమానికి కామారెడ్డి జిల్లా కేంద్రానికి విచ్చేస్తున్న మంద కృష్ణ మాదిగ సభకు తరలి రావాలని అయన కోరారు.




## బచపన్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవ వేడుకలు

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 03 (జనంసాక్షి) :**
పట్టణములోని బచపన్ కిడ్స్ పాఠశాలలో స్నేహితుల దినోత్సవాన్ని జరుపుకున్నారు. పాఠశాల ఆవరణలో జరిగిన కార్యక్రమంలో చిన్నారులు ఒకనొకరు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టుకుని శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఆనంతరం చిన్నారులు ఉపాధ్యాయులకు ఫ్రెండ్‌షిప్ బ్యాండ్‌లను కట్టారు. ఈ సందర్భంగా హెచ్ఎం సుధారాణి మాట్లాడుతూ మన జీవితంలో స్నేహితునిది ఒక ఉన్నతమైన స్థానమని తెలిపారు. స్నేహం వలన మన ఆయుష్షు జీవితకాలం పెరుగుతుందని ఇది శాస్త్రీయంగా నిరూపించ బడిందని మరొకసారి గుర్తు చేశారు. అందుకే స్నేహితులను ఒకరికి ఒకరు సహాయం చేసుకోవాలని, మన జీవితంలో స్నేహితులను ఎప్పటికి మరవద్దని చిన్నారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయ బృందం నసీమా బేగం, కావ్య, శృతి, సంది స్రవంతి, మమత, వాసీమా, శైలజ, లతాశ్రీ, హరిక, అనుషా, మాధవి, సంధ్యా, పీఈటీ అశోక్ తదితరులు పాల్గొన్నారు.



## బాధిత కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ప్రభుత్వ విప్ గంపగోవర్ధన్

**కామారెడ్డి జిల్లా ప్రతినిధి ఆగస్టు 3 (జనం సాక్షి)**
జిల్లాలోని రాజంపేట మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి కుటుంబాన్ని కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే, ప్రభుత్వ విప్ గంప గోవర్ధన్ ఆదివారం పరామర్శించారు. ఐదు రోజుల క్రితం మాజీ ఎంపీటీసీ గుర్రాల రవి తండ్రి గుర్రాల పెద్ద బాలయ్య అనారోగ్యంతో మృతి చెందారు. ఈ విషయం తెలుసుకున్న మాజీ ప్రభుత్వ విప్ కామారెడ్డి మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ బాదిత కుటుంబాన్ని పరామర్శించి ఓదార్చారు. తండ్రి లేని లోటు తీరనిదని ఆత్మవిశ్వాసం కోల్పోకుండా మనోధైర్యం తెచ్చుకొని ముందుకు సాగాలన్నారు. గుర్రాల పెద్ద బాలయ్య చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఆయన వెంట మాజీ ఎంపీపీ బి ఆర్ ఎస్ పార్టీ సీనియర్ నాయకులు నీరుడి శంకర్, జూకంటి మోహన్ రెడ్డి, దుబ్బని శ్రీకాంత్, మచ్చ భాస్కర్, సింహం బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు పాల్గొన్నారు.



## 6న జయశంకర్‌నగర్‌లో నల్ల పోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన

**యైటింక్లయిన్ కాలనీ ఆగస్టు 03 (జనంసాక్షి) :**
పట్టణములోని జయశంకర్‌నగర్‌లో ఈ నెల 6న నల్లపోచమ్మ విగ్రహా ప్రతిష్టాపన చేస్తున్నట్లు జయశంకర్‌నగర్ ఆలయ కమిటీ సభ్యులు అబాల మొగిలి, జంగిలి లక్ష్మయ్య. గరిమిల్ల రవీందర్ రెడ్డి, పుప్పాల లతరవీంద్రనాథ్, బోనగిరి భాస్కర్, పుల్ల శ్రీనివాస్‌లు ఒక సంయుక్త ప్రకటనలో తెలిపారు. ఈ ప్రతిష్టాపన కార్యక్రమాలు రాంపెల్లి మురలీధర్‌శర్మ, పవన్ శర్మ, సందీప్‌శర్మ వేద పండితుల ఆధ్వర్యంలో 6న గణపతి పూజ, యజ్ఞశాల ప్రవేశం అగ్ని స్థాపనం, దేవతా హెూమాముల హోరీతి, 7న నిత్యపూజాబిషేకం, అలంకృతధాన్యాదివాసశయ్యదివాస, మంత్ర పుష్పం, సాముహిక కుంకమ పూజలు, 8న నిత్యపూజాభిషేకం పారాయణం, కళ్యాణం, బలిప్రధానం, పూర్ణాహుతి, మహాకుంభాషేకం, యంత్ర ప్రతీష్టాపన చేయనున్నట్లు తెలిపారు. అదే రోజు మధ్యాహ్నానం అన్నదాన కార్యక్రమం, 9న శనివారం బోనాలు తీయడం జరుగుతుందని, 10న అమ్మవారి కొలుపు ఉంటుందని నిర్వహకులు తెలిపారు. కావున భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి ఆశీస్సులు పొందాలని కమిటీ సభ్యులు కోరారు.

## బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ ఆవిర్భావ సదస్సు

కమ్మర్పల్లి 03 ఆగస్టు (జనంసాక్షి)



ఈనెల 5వ తేదీ మంగళవారం రోజున నిజామాబాద్ లహరి ఇంటర్నేషనల్ హెూటల్లో జరగబోయే బీసీ ఎస్సీ ఎస్టీ జేఏసీ(రైట్స్ & రాజ్యాధికార సాధన జేఏసీ) ఆవిర్భావ సదస్సు కు జిల్లాలో ఉన్న బీసీ,ఎస్సి,ఎస్టీ, లు రాజ్యాధికారం కోసం ఆలోచన కలిగిన నాయకులు, యువకులు, బహుజన వాదం కలిగిన నాయకులు, విద్యా వంతులు,మేధావులు, ప్రజాస్వామ్య ప్రేమికులు,కుల సంఘాల ప్రతినిధులు తరలిరావాలని. ఈ ఆవిర్భావ సదస్సు యొక్క ముఖ్య ఉద్దేశ్యం తెలుసుకొని తెలంగాణలో సామజిక న్యాయం,మన రాజ్యాధికారం కోసం ఆలోచన చేయాలని బీసీ ఎస్సి ఎస్టీ జేఏసీ సభ్యులు ప్రజాస్వామ్య వాది గుర్రం నరేష్ కోరారు.

# సింగరేణి ఉచిత సూపర్ స్పెషాలిటీ వైద్య శిబిరం

**గోదావరిఖని, జనంసాక్షి :**
సింగరేణి అర్జీ.1 ఏరియా ఆస్పత్రిలో సింగరేణి ఆధ్వర్యంలో కేర్ హాస్పిటల్, హైదరాబాద్ వారిచే సూపర్ స్పెషాలిటి ఉచిత వైద్య శిభిరంను ఏర్పాటు చేయడం జరిగింది. ఈ కార్యక్రమానికి ఆర్.జి.1 ఏరియా జిఎం డి.లలిత్ కుమార్ ముఖ్య అతిథిగా పాల్గొని రిబ్బన్ కత్తిరించి ఇట్టి సూపర్ స్పెషాలిటీ ఉచిత వైద్య శిబిరాన్ని ప్రారంభించడం జరిగింది. ఈ సందర్భంగా జిఎం మాట్లాడుతూ సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మెనేజింగ్ డైరెక్టర్ యన్. బలరాం (ఐ.ఆర్.యస్) ఆదేశాల మేరకు కేర్ హాస్పటల్, హైదరాబాదు సూపర్ స్పెషాలిటి డాక్టర్స్ చే ఆదివారం సింగరేణి ఏరియా హాస్పిటల్ గోదావరిఖని నందు ఉద్యోగులు, వారి కుటుంబ సభ్యుల ఆరోగ్య సంక్షేమం కోసం ఉచిత వైద్య శిభిరంను నిర్వహించటం జరిగిందనీ జిఎం తెలిపారు. కేర్ హాస్పిటల్ ప్రదానమైన అత్యున్నతమైన వైద్య డాక్టర్ ల బృందం కార్డియాలాజిస్ట్, న్యురోలాజిస్ట్, మెడికల్ గాస్టోలాజిస్ట్, యురోలాజిస్ట్ పాల్గొని వైద్య పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఇట్టి వైద్య శిబిరంకు సుమారు 400 మందికి హాజరుకావటం జరిగింది. మెడికల్ క్యాంప్ లో పాల్గొన్న వారికి తగిన వైద్య పరీక్షలు నిర్వహించి వారి అనారోగ్య సమస్యలకు తగిన ట్రీట్ మెంట్, మందులతో పాటు అవసరమైన వారికి మెరుగైన వైద్యం కోసం హైదరాబాద్ కు రిఫర్ చేయటం జరిగింది.సింగరేణి ఆధ్వర్యంలో అర్జీ.1 ఏరియా ఆసుపత్రిలో ఇట్టి సూపర్ స్పెషాలిటీ మెడికల్ క్యాంపు నిర్వహించిన జిఎం గారిని పలువురు అభినందించారు. సుదర ప్రాంతాలకు పోకుండా ఇక్కడే వారి యొక్క అనారోగ్య సమస్యలకు తగిన ట్రీట్ మెంట్ తీసుకోవడం జరిగింది. ఈ కార్యక్రమంలో ఎస్.ఓ.టు జిఎం ఆంజనేయ ప్రసాద్, ఏఐటీయుసి బ్రాంచి సెక్రటరీ ఆరేల్లి పోషం, నాయకులు మహేష్, ఏసిఎంఓ డా.అంబిక, ఏరియా సెక్యూరిటీ ఆఫీసర్ వీరా రెడ్డి,డిప్యూటీ పర్సనల్ మేనేజర్ వేణు, సీనియర్ పిఓ లు శ్రీనివాస్, ఫిరోజ్ ఖాన్ బంజారా హిల్స్‌లోని కేర్ హాస్పిటల్స్ వైద్యుల డాక్టర్ ఎ.ఎస్.వి.నారాయణ రావు, సీనియర్ కన్సల్టెంట్ కార్డియాలజిస్ట్, డాక్టర్ సందేశ్ నానిసెట్టి, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డాక్టర్. ఎం.పి.వి. సుమన్, కన్సల్టెంట్ న్యూరాలజిస్ట్, డాక్టర్ ఎస్. జగదీశ్వర్, కన్సల్టెంట్ గ్యాస్ట్రోఎంటరాలజిస్ట్, డాక్టర్ ఎన్. భాస్కర్ రెడ్డి కన్సల్టెంట్ యూరాలజిస్ట్ఇతర అధికారులు పాల్గొన్నారు.



## కృష్ణవేణి పాఠశాల విద్యార్థులు..

**వ్యవసాయంలో భాగంగా నారును నాటే అనుభవం..**

**గోదావరిఖని, జనంసాక్షి :**
స్థానిక కృష్ణవేణి పాఠశాల (అడ్డగుంటపల్లి) మంజుల శ్రీనివాస్ రెడ్డి ప్రోత్సాహంతో పాఠశాల విద్యార్థులలో వ్యవసాయంపై అవగాహన పెంచే లక్ష్యంతో క్షేత్ర పర్యటన నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థిని విద్యార్థులు మేడిపల్లి సెంటర్ సమీపంలోని వ్యవసాయ క్షేత్రానికి వీక్షించి నారు నాటు ప్రక్రియను ప్రత్యక్షంగా చూడడం జరిగినది. రైతుల సహకారంతో విద్యార్థులు నారు నాటే ప్రక్రియలో స్వయంగా పాల్గొనడం ద్వారా వ్యవసాయ పద్ధతులపై నిజమైన అవగాహన పొందారు. గ్రామీణ జీవనశైలి, ప్రకృతి సమీక్ష, సంప్రదాయ పద్ధతులపై పిల్లలు ఆసక్తికరంగా గమనించారు.ఈ కార్యక్రమాన్ని పాఠశాల ప్రధానోపాధ్యాయులు, టీచర్లు సమర్ధ వంతంగా నిర్వహించారు. విద్యార్థుల భవిష్యత్తు అభివృద్ధికి గ్రామీణ మూల్యాలను అందించాలనే అభిప్రాయాన్ని వారు వ్యక్తం చేశారు.



## పెద్దకర్మ కార్యక్రమానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన పడాల అజయ్ గౌడ్



సుల్తానాబాద్, ఆగస్టు 03 (జనంసాక్షి) : మండలం లోని కనుకుల గ్రామ, నిరుపేద అయినటు వంటి ముమ్మాడినర్స య్య ఇటీవల మరణించడం జరిగినది. వారి కుటుంబానికి, కుటుంబ సభ్యులకు ప్రగాఢ సంతాపం సానుభూతిని వ్యక్తం చేస్తూ, పెద్దకర్మ కోసం గర్రెపల్లి మాజీ సర్పంచ్, సర్పంచుల ఫోరం మాజీ మండల అధ్యక్షులు, జడ్పిటిసి ఆశావాహ అభ్యర్థి పడాల అజయ్ గౌడ్ సౌజన్యంతో వారి కుటుంబానికి 50 కిలోల బియ్యాని అందజేశారు. ఈ కార్యక్రమంలో బి ఆర్ఎస్ బీసీ సెల్ మండల కన్వీనర్ గరిగంటి కుమార్ బాబు, నాయకులు కర్రె కుమార్, కొమ్మిడి తిరుపతిరెడ్డి మాజీ ఉప సర్పంచ్, వార్డు సభ్యులు చెట్టి అశోక్,గరిగంటి కుమార్,తుడి చంద్రయ్య, పల్లెర్ల రాజు గౌడ్,తదితరులు పాల్గొన్నారు.

## వివాహ శుభకార్యానికి 50 కేజీల బియ్యాన్ని అందజేసిన పడాల అజయ్ గౌడ్

**- 25 కేజీలు అందజేసిన పూ రేళ్ల శ్రీనివాస్ గౌడ్**



సుల్తానాబాద్, ఆగస్టు 03(జనంసాక్షి) : గర్రెపల్లి మాజీ సర్పంచ్ సుల్తానాబాద్ మండల సర్పంచుల ఫోరమ్ మాజీ అధ్యక్షులు జడ్పీటీసీ ఆశావాహి అభ్యర్థి పడాల అజయ్ గౌడ్ మంచరామి గ్రామం లో నిరుపేద,పేదింటి ఆడపడుచు ఈరెల్లి లక్ష్మి చక్రవర్తి రెండవ కుమార్తె వివాహానికి 50 కిలోల బియ్యం అందజేశారు. అంతేకాకుండా మంచరామీ గ్రామానికి చెందిన పూరెళ్ల శ్రీనివాస్ గౌడ్, 25 కిలోల బియ్యం అందజేశారు.

## గొట్టం మల్లయ్య జ్ఞాపకార్థం మొక్కలు నాటిన మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మీ మల్లయ్య

సుల్తానాబాద్, ఆగస్టు 03 (జనంసాక్షి) :

సుల్తానాబాద్ పట్టణానికి చెందిన, కీర్తిశేషులు మాజీ కో ఆప్షన్ సభ్యులు గొట్టం మల్లయ్య 70, వ జయంతి సందర్భంగా స్థానిక పెరిక గిద్ద హనుమాన్ దేవాలయం లో గొట్టం మల్లయ్య,జ్ఞాపకార్థం 9 వ,వార్డు మాజీ కౌన్సిలర్ గొట్టం లక్ష్మి మల్లయ్య మొక్కలు నాటారు. గొట్టం మల్లయ్య రాజకీయ ప్రస్థానంలో ప్రజలకు చేసిన సేవలు ఈ సందర్భంగా గుర్తు తెచ్చుకొని స్మరించుకున్నారు. గొట్టంమల్లయ్య,చేసిన మంచి పనులు , సుల్తానాబాద్ పట్టణంలో చేసిన అభివృద్ధి పనులు , ప్రజలకు ఏ సమస్య వచ్చినా నేనున్నా అంటూ వచ్చి అంకితభావంతో పనిచేసిన తీరును, మల్లయ్యముక్కు సూటిగా మాట్లాడే స్వభావాన్ని,వ్యక్తిత్వాన్ని గుర్తుతెచ్చుకున్నారు. ఇలా వారి గురించి తదితర విషయాలను ఎంతో ప్రేమగా మనసు నిండా స్మరించుకన్నారు. ఈ కార్యక్రమంలో అర్చకులు శ్రీమాన్ అభిలాష్ , ఆలయ కమిటీ డైరెక్టర్ కత్తర్ల పోచమల్లు ,శ్రీగిరి అనిత శ్రీనివాస్,గుబిడి సంతోష్,గొట్టం రాజు వరలక్ష్మి ,శ్రీనివాస్,అమృత ,కస్తూరి పద్మ ,కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బిజెపిరాష్ట్ర అధ్యక్షుని పర్యటనను విజయవంతం చేయండి

**- బిజెపి జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్**



సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : బిజెపి రాష్ట్ర అధ్యక్షునిగా నియామకమై మొట్టమొదటిసారిగా ఈనెల 5న, బిజెపి రాష్ట్ర అధ్యక్షులు ఎన్ రామచంద్రరావు పెద్దపల్లి లోని ఎంబి గార్డెన్ లో జరిగే జిల్లా కార్యకర్తల సమ్మేళనానికి హాజరవుతున్నారని బిజెపి నాయకులు కార్యకర్తలు రైతులు మహిళలు అభిమానులు పెద్ద ఎత్తున తరలివచ్చి విజయవంతం చేయాలని బిజెపి జిల్లా కార్యదర్శి సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు. బిజెపి జిల్లా అధ్యక్షులు కర్రే సంజీవరెడ్డి ఆధ్వర్యంలో జరిగే ఈ కార్యక్రమానికి ఉదయం 9.45 నిమిషములకు సుల్తానాబాద్ కు చేరుకోగా, పార్టీ శ్రేణులు భారీ ఘన స్వాగతం పలికిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి,కార్యకర్తలను ప్రజలను ఉద్దేశించి మాట్లాడిన అనంతరం పెద్ద పల్లికి భారీ కాన్వాయ్ తో బయలుదేరి వెళ్తారని మహేందర్ యాదవ్ తెలిపారు. మధ్యాహ్నం 12 గంటలకు పెద్దపల్లి ఎంబి గార్డెన్ కు చేరుకొని జిల్లా కార్యకర్తల సమ్మేళనంలో పాల్గొంటారని పేర్కొన్నారు. జిల్లాలోని సీనియర్ బిజెపి నేతలు, నాయకులు కార్యకర్తలు అభిమానులు మహిళలు పెద్ద ఎత్తున తరలిరావాలని సౌదరి మహేందర్ యాదవ్ పిలుపునిచ్చారు.

## బాధిత కుటుంబానికి ఆర్థిక చేయూత అందించిన మున్సిపల్ కార్మికులు



సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : మున్సిపల్ కార్యాలయంలో పారిశుద్ధ్య కార్మికునిగా విధులు నిర్వహిస్తున్న మామిడిపల్లి ప్రవీణ్ కుమార్ ఇటీవల మరణించగా, నిరుపేద కుటుంబం కావడంతో దాతల నుండి సేకరించిన విరాళాలను ఆదివారం బాధిత కుటుంబానికి రంగంపల్లిలోని ప్రవీణ్, నివాసంలో,మున్సిపల్ కార్మికులు న్యాతరి రాజ్ కుమార్ ఆధ్వర్యంలో అందజేశారు. ఈ కార్యక్రమంలో చిలుముల లక్ష్మణ్, శ్రీనివాస్ తో పాటు తదితరులు ఉన్నారు.

## బిజీ డి కె ఎస్ నూతన కార్యవర్గం ఎన్నిక



సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : సుల్తానాబాద్ మున్సిపల్ పట్టణంలోని ఆదివారం పెద్దపల్లి జిల్లా భారతీయ మజ్దూర్ సంఘ్ భారతీయ పోస్టల్ ఎంప్లాయిస్ ఫెడరేషన్ అనుబంధ భారతీయ గ్రామీణ డాక్ కర్మచారి సంఘ్ యూనియన్ పెద్దపల్లి డివిజన్ మొదటి సమావేశం సుల్తానాబాద్ లోని శ్రీవాణి జూనియర్ కళాశాలలో సర్కిల్ కార్యదర్శి వినయ్ సుధీర్ అధ్యక్షతన జరిగింది. ఇట్టి సమావేశానికి ముఖ్య అతిథులుగా బి ఎం ఎస్ రాష్ట్ర కార్యదర్శి శ్రీనివాస్ గౌడ్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ పాల్గొని,ఈ సమావేశం లో డివిజన్ కమిటీని ఎన్నుకోవడం జరిగింది. భారతీయ గ్రామీణ డాక్ కర్మ చారి సంఘ్, సబ్ విజన్ అధ్యక్షుడిగా యన్,మల్లేశం, కార్యదర్శిగా ఎం, సమ్మయ్య, కోశాధికారిగా కె, శ్రావణ్ కుమార్, డిప్యూటీ కార్యదర్శిగా బి, హరిహరన్ లను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగినది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



## బ్యాట్మింటన్ క్రీడాకారులకు శుభవార్త

◆ పెద్దపల్లిలో బ్యాట్మింటన్ ఇండోర్ స్టేడియం

◆ స్టేడియం నిర్మాణానికి రూ.2.30 కోట్లు మంజూరు

**చేయించిన ఎమ్మెల్యే చింతకుంట విజయరమణరావు**

పెద్దపల్లి,ఆగస్టు 03(జనంసాక్షి) : పెద్దపల్లి నియోజకవర్గ అభివృద్ధిలో భాగంగా పెద్దపల్లి లోని మార్కెట్ యార్డ్ ఆవరణలో బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం నిర్మించేందుకు ప్రభుత్వం నుండి రూ.2.30 కోట్లు మంజూరు ఇపించినట్టు పెద్దపల్లి శాసనసభ్యులు చింతకుంట విజయరమణ రావు వెల్లడించారు. ఆదివారం ఆయన పెద్దపల్లిలో ఇందుకు సంబంధించిన వివరాలు వెల్లడిస్తూ మీడియాకు జీవో కాపీని విడుదల చేశారు. ఇంటిగ్రేటెడ్ మార్కెట్ కోసం గతంలో అసంపూర్తిగా నిర్మించబడిన స్ట్రక్చర్ ను బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం గా తీర్చిదిద్దేందుకు జిల్లా కలెక్టర్ తో కలిసి ఇటీవల ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. నూతన ఇంటిగ్రేటెడ్ మార్కెట్ ను ప్రస్తుతం ఉన్న కూరగాయల మార్కెట్ ఆవరణలోనే రూ.5 కోట్లతో నిర్మింపబడుతోందని చెప్పారు. బ్యాడ్మింటన్ ఇండోర్ స్టేడియం పనులకు సంబంధించి రెండు మూడు రోజుల్లోనే టెండర్లు పిలవడం జరుగు తుందని వివరించారు. త్వరలోనే పనులను కూడా చేపడతామని ఎమ్మెల్యే విజయరమణ రావు తెలిపారు. క్రీడాకారులను ప్రోత్సహించేందుకు ఇండోర్ స్టేడియం నిర్మిస్తున్నట్లు చెప్పారు. ఈ సందర్భంగా బ్యాట్మింటన్ క్రీడాకారులు ఎమ్మెల్యే విజయరమణ రావు కి కృతజ్ఞతలు తెలియజేశారు.



## వైభవంగా ఆర్యవైశ్యుల వనభోజనాలు

సుల్తానాబాద్,ఆగస్టు 03(జనంసాక్షి) : శ్రావణమాసం ను పురస్కరించుకొని ఆదివారం ఎలిగేడు మండలం ర్యాకల్ దేవ్ పల్లి గ్రామంలోని నాగలింగేశ్వర స్వామి దేవాలయం ఆవరణలో సుల్తానాబాద్ పట్టణ ఆర్యవైశ్య సంఘం ఆధ్వర్యంలో వనభోజనాలు,స్నేహితుల దినోత్సవ వేడుకలను వైభవంగా జరుపు కోవడం జరిగింది. ఈ సందర్భంగా దంపతులు, భక్తులు నాగలింగేశ్వర స్వామి దేవాలయంలో ప్రత్యేక పూజలు చేశారు, పూజారి పారువెళ్ల అభిషేక్ శర్మ భక్తులకు తీర్థప్రసాదాలు అందజేశారు,ఆటపాటలతో ఫ్రెండ్షిప్ డే శుభాకాంక్షలు తెలుపుకుంటూ ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. ముఖ్య అతిథిగా పాల్గొన్న పెద్దపల్లి జిల్లా ఆర్యవైశ్య సంఘం నాయకులు వెంకట్ నారాయణ మాట్లాడుతూ ఆర్యవైశ్యులందరూ కలిసి ఉంటే ఏదైనా సాధిస్తారని, ఈ వనభోజనాల వేడుకలను ఇంత పెద్ద ఎత్తున ఘనంగా జరుపుకోవడం చాలా సంతోషం అన్నారు. ఈ కార్యక్రమం లో జిల్లా ఆర్యవైశ్య మహిళా అధ్యక్షురాలు మంచాల జ్యోతి, జిల్లా నాయకులు కోలేటి రమేష్ తో పాటు సుల్తానాబాద్ పట్టణ మండల ఆర్యవైశ్య సంఘం ప్రతినిధులు, నాయకులు మహిళలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.